# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 8 మార్చి 2025

సంపుటి: 14, సంచిక: 335 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ఏపీలో బీఎడ్ పరీక్ష పేపర్ లీక్

పరీక్ష రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన మంత్రి లోకేష్



2



## జైలు పక్షిగా మారిన పోసాని

2

# ప్రజాభవన్ వేదికగా నేడు అఖిలపక్ష సమావేశం

కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారమే ఏజెండాగా నిర్ణయం

ముఖ్య అతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్

కిషన్ రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి



**హైదరాబాద్,మార్చి 7(నిఘా న్యూస్)** పార్లమెంట్ మలివిడత సమావేశ్వలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండిరగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండిరగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి

..మిగతా 2లో



## బీఆర్ఎస్ అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వండి

బీసీలపై చిత్తశుద్ధి ఉందని నిరూపించుకోండి

ఈటలను వేధించి ఎందుకు బటయకు పంపారు

దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్న ఎంపీ రఘునందన్

**సిద్దిపేట మార్చి 7(నిఘా న్యూస్)** రాజకీయ లబ్ధికోసం బీసీలపై ప్రేమ ఉన్నట్టు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతున్నారు.. తప్ప బీసీలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్‌తో మాట్లాడి పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీకి ఇప్పించాలని కవితకు సవాల్ విసిరారు. బీసీలకు అన్యాయం జరిగిందని

..మిగతా 2లో

# అధికారంలోకి రాలేమని దక్షిణాదిపై బీజేపీ కుట్రలు

## ఉత్తరాదికి మేలు చేకూర్చేలా డీలిమిటేషన్

- డీలిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు
- దక్షిణ భారతంలో బీజేపీకి 29 ఎంపీ సీట్లే
- ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్ష తీర్చుకునే యత్నం
- కేంద్రం జన గణనతో పాటు కుల గణన చేపట్టాలి
- ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్
- ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సీఎం రేవంత్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ మార్చి 7(నిఘా న్యూస్)** దక్షిణాది రాష్ట్రాపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన

..మిగతా 2లో



### డీలిమిటేషన్‌తో ఒక్క సీటైనా తగ్గదు

మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన

వచ్చే పార్లమెంట్ నాటికి

మహిళా రిజర్వేషన్లు: కిషన్ రెడ్డి

2



వివేకా హత్య కేసులో ఆరుగురు సాక్షుల

## అనుమానాస్పద మృతి

వాచ్‌మెన్ రంగన్న హత్యపై కేబినేట్‌లో సుదీర్ఘ చర్చ

జగన్ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలన్న చంద్రబాబు

సాక్షులు వరుసగా చనిపోవడం వెనక కుట్ర ఉందని అనుమానం

**అమరావతి మార్చి 7 (నిఘా న్యూస్)** వాచ్‌మెన్ రంగన్న మృతి ముమ్మాటికీ అనుమానాస్పదమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వివేకా హత్య కేసులో సాక్షులు వరుసగా మృతి చెందడంపై ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. మిగిలిన వారికి రక్షణ కల్పించాలని సిఎం డిజిపిని ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివేకా హత్యకేసు సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోతున్న అంశంపై దాదాపు గంటపాటు చర్చ జరిగింది. రంగన్నను పోలీసులే చంపారంటూ తొలుత వార్తలు రావడంపై మంత్రి వర్గంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. 'ఏ దురుద్దేశం లేకపోతే రంగన్న మృతిని పోలీసులకు ఎందుకు

..మిగతా 2లో

## జనసేన నుండి నాగబాబు నామినేషన్

నాగబాబు అభ్యర్థిత్వాన్ని సమర్థించిన లోకేశ్



2



బీఆర్ఎస్ రజతోత్సవంపై

## కేసీఆర్ సమీక్ష

ఏప్రిల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం

పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం

**హైదరాబాద్ మార్చి 7(నిఘా న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

వచ్చేవారం నుంచి

## ఇందిరమ్మ ఇండ్లు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం మార్చ్ 7(నిఘా న్యూస్)** వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ,పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు.అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది.ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి,సంక్షేమం చేపడుతున్నాం.ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది.ఇచ్చిన ప్రతి మాటను హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## సభకు వచ్చి నిజాలు మాట్లాడాలి

బయట మీడియాతో ఇష్టానుసారంగా మాట్లాడితే కుదరదు

పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు వ్యాఖ్యలు దారుణం

వైకాపా తీరుపై మండిపడ్డ జనసేన ఎమ్మెల్యేలు



**అమరావతి మార్చి 7(నిఘా న్యూస్)** జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై జనసేన నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, జనసేన నేత బోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సత్తెనపల్లి ఇంచార్జి కూడా కానీ అంబటి రాంబాబు పవన్‌పై మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వైసీపీ పాకిస్థాన్ లాంటిదని.. కూటమి ఇండియా లాంటిదంటూ వ్యాఖ్యలు చేశారు. మీరు సభకు రావాలి సమస్యలపై మాట్లాడాలి. బయట ప్రెస్‌మీట్ పెట్టి ఇష్టానుసారం మాట్లాడడం సరికాదు. వైసీపీ లీడర్లు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఎమ్మెల్యేలు హెచ్చరించారు. 2019 నుంచి

..మిగతా 2లో

## తప్పుడు మ్యాపులతో నల్లచెరువు



కబ్జాలను ప్రోత్సహిస్తున్న అధికారులు

120 ఎకరాల విస్తీర్ణంతో నిండు కుండలా ఉండేది

పీర్జాదిగూడ పెద్ద చెరువులో కలిసే చెరువు కాలువ సైతం కాన రాకుండా పోయింది

మేడిపల్లి ఉప్పల్ రెవెన్యూ మధ్య పొత్తుల చెరువు కావడంతో అధికమైన దోపిడి

అప్పటి తాసిల్దార్ లచ్చిరెడ్డి కబ్జా దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయించారు

హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ రజితా రెడ్డి



# డీలిమిటేషన్‌తో ... ఒక్క సీటైనా తగ్గదు

**మోడీ నాయక త్వంలో త్వరలో జనగణన**

**వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు**

**హైదరాబాద్ మార్చి 7(నిఘా న్యూస్)** త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడిరచారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడిరచారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలి పెట్టవద్దు. కుటుంబ రాజకీయాలు వద్దు, ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్, అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## జైలు పక్షిగా మారిన పోసాని

**నరసరావుపేట మార్చి 7(నిఘా న్యూస్)** నటుడు పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు అయింది. ఉమ్మడి కడప జిల్లాలోని ఓబులరెడ్డి ప్లలె పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన కేసులో మొబైల్ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. పోసానిని కస్టడీకి ఇవ్వాలంటూ దాఖల్కైన పిటిషన్‌ను మొబైల్ కోర్టు కొట్టి వేసింది. మరోవైపు పల్నాడు జిల్లాలోని నరసరావుపేటలో పోసానిపై నమోద్కైన కేసులో మాత్రం ఆయనకు బెయిల్ మంజూరు చేయలేదు. అయితే పోసానికి రెండు రోజుల పాటు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తూ నరసరావుపేట కోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో శని, ఆదివారాలు పోసానిని పోలీసులు విచారించనున్నారు. అయితే పోసాని కోరితే,న్యాయవాది సమక్షంలో ఆయన్ని విచారించాలంటూ పోలీసుకు కోర్టు సూచించింది. ఇంకోవైపు పోసాని బెయిల్ పిటిషన్‌పై విచారణను సోమవారానికి కోర్టు వాయిదా వేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులు ఇటీవల నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు. పోసాని కస్టడీ కోరుతూ నరసరావుపేట పోలీసులు పిటిషన్ వేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం పోసానిని కస్టడీకి అనుమతిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.

## ఏపీలో బీఎడ్ పరీక్ష పేపర్ లీక్

**పరీక్ష రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన మంత్రి లోకేష్**

**అమరావతి మార్చి 7 (నిఘా న్యూస్)** నాగార్జున వర్సిటీ పరిధిలో బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్ష పేపర్ లీక్ ప్రచారంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆచార్య నాగార్జున వర్సిటీలో పేపర్ లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. పేపర్‌లీక్ అంశంపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది అని చెప్పుకొచ్చారు. విచారణ జరపాల్సిందిగా అధికారులను ఆదేశించామని. లీక్ ప్రచారం నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదని చెప్పుకొచ్చారు. బాధ్యులపై కఠిన చర్యలుంటాయని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావొద్దు అని విద్యాశాఖ అధికారులకు మంత్రి నారా లోకేశ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**వరుస లీకేజ్ ప్రచారంపై ఆందోళన**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో బీఎడ్ పరీక్షల ప్రశ్నాపత్రం లీక్ అవ్వడం కలకలం రేపుతోంది. బీఎడ్ మొదటి సెమిస్టర్‌కు సంబంధించి నేటి మధ్యాహ్నం 2 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్ పరీక్ష జరగాల్సి ఉంది. అయితే పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పేపర్ లీక్ అయింది. కాలేజీల యాజమాన్యాలే పేపర్ లీక్ చేసినట్టు ఆరోపణలు వినిపించాయి. అయితే ఈ అంశంపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సుబ్బారావు స్పందించారు. పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందు సీడీ ద్వారా పేపర్ రిలీజ్ చేశారని,అది బయటికి ఎలా లీకైందో తెలియదని ప్రొఫెసర్ సుబ్బారావు తెలియజేశారు. నిన్న జరిగిన పరీక్షలోనూ క్వశ్చన్ పేపర్ అరగంట ముందే బయటికి వచ్చినట్టు ప్రచారం జరుగుతుంది. అయితే వరుసగా జరుగుతున్న ఈ క్వశ్చన్ పేపర్ల లీకేజీ ఘటన పై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# తప్పుడు మ్యాపులతో నల్లచెరువు

**ఉప్పల్ మార్చి 7 (నిఘా న్యూస్)** ఉప్పల్ నల్లచెరువు 2007కు పూర్వం నిండు కుండ వలె ఉండేదని ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి తెలిపారు. నేడు చెరువు మూడు వైపులా కబ్జాలకు గురయిందన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని చెరువు పరిరక్షణకు కంచెను నిర్మించాలని కోరారు. చెరువు పరిరక్షణకు పూర్తిస్థాయిలో సర్వే చేయాలని సూచించారు. ఉప్పల్ నల్లచెరువు పరిరక్షణపై కార్పొరేటర్ రజితా రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి పలు విషయాలను వివరించారు. నల్లచెరువు వరంగల్ జాతీయ రహదారి పక్కన సుమారు 120 ఎకరాల విస్తీర్ణంతో కళకళలాడుతూ ఉండేదన్నారు. ఉప్పల్, మేడిపల్లి రెవెన్యూ(గతంలో ఘట్‌కేసర్) మండలాల పరిధిలో ఉందన్నారు. ఇది ఉప్పల్, బోడుప్పల్ ప్రాంతాలకు మధ్యలో ఉందని తెలిపారు. నల్ల చెరువు ఎప్పుడు నిండుగా ఉండటంతోనే ఉప్పల్, బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటకుండా కాపాడుతుందన్నారు. 2007 ముందు పద్ధతి ప్రకారం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను రెవెన్యూ, ఇరిగేషన్, లేక్స్ విభాగం, హెచ్‌ఎండీఏ విభాగాల అధికారులు సంయుక్తంగా గుర్తించేవారని గుర్తు చేశారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించిన హద్దు రాళ్లను కూడా పెట్టేవారన్నారు. 2008 నుంచి బోడుప్పల్ వైపుకు నల్లచెరువులో కబ్జాలు మొదలయ్యాయి. అయినప్పటికీ నాడు ఘట్‌కేసర్ రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఉప్పల్ రెవెన్యూ విభాగం అధికారులు ఘట్‌కేసర్ వారి మీద నెట్టేసి తమకేం పట్టనట్టుగా వ్యవహరిస్తూ వచ్చారన్నారు. పొత్తుల చెరువు కావడంతో ఉప్పల్, ఘట్‌కేసర్ రెవెన్యూ విభాగాల అధికారుల సమన్వయ లోపం, నిర్లక్ష్యం కారణంగా కబ్జాలు మొదలయ్యాయని గుర్తు చేశారు. రెండు ఏళ్లల్లోనే బోడుప్పల్ వైపుకు ఏకంగా చెరువును పూడుస్తూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. 2011లో మరో కొందరు బోడుప్పల్ వైపు చెరువులో రాత్రికి రాత్రే మట్టిపోసి పూడ్చేసి కబ్జాకు పాల్పడ్డారన్నారు. నాటి తహాశీల్దార్ లచ్చిరెడ్డి ఈ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు బనాయించారని గుర్తు చేశారు. పూర్తి స్థాయిలో చెరువును సర్వే చేయించి కబ్జాలను గుర్తించారని తెలిపారు. దీనికి సంబంధించిన మ్యాప్‌లను



సైతం సిద్ధం చేయించారన్నారు. 2017-18లో గత ప్రభుత్వం చెరువు అభివృద్ధి, సుందరీకరణకు రూ.11 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. చెరువులో అభివృద్ధి, సుందరీకరణ పనులను ఏమీ చేపట్టలేదన్నారు. చెరువు మధ్యలో నుంచి కట్ట(బండ్)ను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. పనులు చేయకపోగా నిధుల వృధాతో పాటు చెరువు కబ్జాకు తెర లేపారని గుర్తు చేశారు. దీంతో చెరువు మూడు వైపులా సుమారు 35 ఎకరాలకు పైగా చెరువు భూమి కబ్జాకు గురవుతూనే ఉందన్నారు. కొందరు చెరువులో మట్టిపోసి అద్దెలకు ఇచ్చుకొని లక్షల రూపాయలు ఈ రూపంలో తీసుకుంటున్నారని తెలిపారు. బోడుప్పల్ వైపుకు మళ్లీ ఇళ్ల నిర్మాణాలను చేస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. నల్లచెరువు లోపల ఒకరు ఏకంగా మట్టిపోసి ఓ ప్రార్థన మందిరాన్ని కూడా నిర్మించినప్పటికీ ఎలాంటి చర్యలు లేవన్నారు. మందిరం ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం చెరువుకు మూడు వైపులా కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని వివరించారు. చిన్న చిన్న ప్లాట్లను చేసి పేదలకు అమ్ముతు కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. చెరువును ఇప్పుడు కాపాడకపోతే మిగిలే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం రెవెన్యూ, ఇతర విభాగాల వద్ద తప్పుడు మ్యాప్‌లు ఉన్నాయన్నారు. 2010-11కు పూర్వం ఉన్న మ్యాప్‌లను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం చెరువులో ఉన్న కబ్జాలను తొలగించాలన్నారు. చెరువు పరిరక్షణకు చెరువు మధ్యలో ఉన్న బండ్(కట్ట) బయట హద్దులను గుర్తించి చెరువు చుట్టూ పరిరక్షణకు కంచెను ఏర్పాటు చేయాలని కోరారు.

## సభకు వచ్చి నిజాలు మాట్లాడాలి

మొదటి పేజీ తరువాయి...

2024 వరకు 5 సంవత్సరాలు రాష్ట్రం చీకటిలో ఉందన్నారు. జగన్ పుట్టగానే ఎంపీ గానో ఎమ్మెల్యే గానో పుట్టలేదని తండ్రి పదవి అడ్డంపెట్టుకుని అక్రమ ఆస్తుల సంపాదించింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు. బియ్యం దొంగలంతా వైసీపీలోనే ఉన్నారన్నారు. చంద్రశేఖర్ రెడ్డి, రంగనాథ్ రాజు, పేర్ని నాని బియ్యం దొంగలు కాదా అని ప్రశ్నించారు. నాదెండ్ల మనోహర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అక్రమ బియ్యం రవాణాని అరికట్టారన్నారు. 'నువ్వు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసావ్, దయా ఫాంవాల్ అంటే ఏంటో తెలియదు నీకు' అంటూ అంబటిని ప్రశ్నించారు. కోట్లాది మంది రైతుల కుటుంబాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండగా నిలిచారన్నారు. జగన్ సొంత నియోజకవర్గంలో కూడా రైతులకు బాసటగా పవన్ కళ్యాణ్ నిలిచారని తెలిపారు. వైసీపీలాగా ప్రతిసారి ఎన్నికలకు ఒక స్టంట్ చేసే అలవాటు తమకు లేదన్నారు. కోడి కత్తి, గులాకారాయి, బాబాయి హత్యని అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చింది జగన్ అంటూ దుయ్యబట్టారు. ఋషికొండలో ప్యాలెస్ ఎందుకు కట్టారని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు జగన్ ఆస్తులెంత, లేనప్పుడు ఆస్తులెంత అని నిలదీశారు. గత 5 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కూడా ఏ రోజు చెప్పలేదని మండిపడ్డారు. అధికారం ఇచ్చిన వారికి సేవ చేయడం మన బాధ్యత అని చెప్పుకొచ్చారు. జగన్ రాష్ట్రానికి, ఆయన నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు వైసీపీ ప్రారంభించిందని అన్నారు. హౌస్‌కు వచ్చి ప్రజాసమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. వైసీపీ నాయకులు మాట్లాడ దల్చుకుంటే రాజకీయంగా మాట్లాడాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. వైసీపీ ఉన్న 5 సంవత్సరాలు ఎన్ని పరిశ్రమలు తెచ్చారని.ఈ ఆరు నెలల్లోనే లోకేష్ ఎన్ని తెచ్చారు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని తయారుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం, అమరావతి విషయంలో తాము ఇచ్చిన హామీలు నిలుపుకుంటామని స్పష్టం చేశారు. కోట్లాది రూపాయలు పవన్ కల్యాణ్ రైతులు కోసం సొంత డబ్బులు ఇచ్చారని. వైసీపీ ప్రజల సొమ్మును దిగమింగారంటూ వ్యాఖ్యలు చేశారు. సీబీఎన్, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు.

## బీఆర్ఎస్ అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి...

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శలు చేశారు. గజ్వేల్ పట్టణంలో శుక్రవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. శాసనసభలో పార్టీ ప్రతిపక్ష నాయకుడిని బీసీ నేతకు ఇవ్వండి. శాసన మండలిలో కూడా మరో బీసీ నేతకు ఇవ్వాలని ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన నాలుగు మంత్రి పదవులు బీసీలకు ఎందుకు ఇవ్వరని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఈటల రాజేందర్ బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు బీసీల్లో పెద్ద సామాజిక వర్గానికి చెందిన ఈటలను మధ్యలోనే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేసీఆర్ కుటుంబానికి పదవులు కావాలి మరి బీసీలకు పదవులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ రోజు ఫామ్‌హౌస్ చర్చలో కేసీఆర్‌తో తాను చెప్పిన విషయంపై కవిత మాట్లాడాలని సవాల్ విసిరారు. ఢల్లీ ముఖ్యమంత్రి అవకాశం వస్తే బీజేపీలో ఒక మహిళకు ఇచ్చామని గుర్తుచేశారు. మొదటి ఐదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేని ఒకే ఒక కేబినెట్ ఈ దేశంలో ఏద్కైనా ఉంటే అది కేసీఆర్ కేబినెట్ అని విమర్శించారు. బీజేపీని విమర్శించే ముందుగా బీఆర్ఎస్ చేసిన తప్పులు సరిదిద్దుకోవాలని చెప్పారు. బీజేపీ వైపు వేలెత్తి చూపించే బదులు ముందుగా బీఆర్ఎస్ నేతలు తప్పులు సరిదిద్దుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు హితవు పలికారు.



## జనసేన నుండి నాగబాబు నామినేషన్

**నాగబాబు అభ్యర్థిత్వాన్ని సమర్థించిన లోకేశ్**

**అమరావతి మార్చి 7 (నిఘా న్యూస్)** ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన ప్రధాన కార్యదర్శి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బలపరిచారు. రిటర్నింగ్ అధికారిణి వనితా రాణికి నాగబాబు తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ సహా ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ జనసేన పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా ఈ బాధ్యతను తీసుకొన్నారు. ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, ఆరణి శ్రీనివాసులు, లోకం నాగ మాధవి, పంచకర్ల రమేష్ బాబు, పత్సమట్ల ధర్మరాజు, సుందరపు విజయ్ కుమార్, అరవ శ్రీధర్, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణలు సంతకాలు చేశారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రి నాదెండ్ల మనోహర్ సంతకం చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక నామినేషన్‌లకు మార్చి 10 చివరి గడువు. ప్రభుత్వ సెలవు రోజులు మినహాయించి మిగిలిన ఏ రోజ్కెనా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ శాసనసభ భవనంలో నామినేషన్‌లను స్వీకరిస్తారు. మార్చి 11న ఉదయం 11 గంటలకు నామినేషన్‌ల పరిశీలన, మార్చి 13న మధ్యాహ్నం మూడు గంటల్లోపు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.

## ప్రజాభవన్ వేదికగా నేడు అఖిలపక్ష సమావేశం

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ, స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరు కానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిఆర్ఎస్‌కు కేవలం రాజ్యసభలో మాత్రమే సభ్యులు ఉన్నారు.

## వివేకా హత్య కేసులో ఆరుగురు సాక్షుల అనుమానాస్పద మృతి

మొదటి పేజీ తరువాయి...

ఆపాదిస్తారు. రంగన్న మృతిని ప్రభుత్వానికి ఆపాదించాలనే కుట్ర ఉందని కొందరు మంత్రులు వ్యాఖ్యానించినట్టు సమాచారం. వివేకా కేసులో మరో సాక్షి దస్తగిరికి వచ్చిన బెదిరింపులపైనా చర్చ జరిగింది. వాచ్‌మెన్ మృతి వెనుక ఉన్న అనుమానాలను డీజీపీ మంత్రులకు వివరించారు. అనుమానాస్పద మృతేనని పోలీసుల విచారణలోనూ నిర్ధరణ అయిందన్నారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని పదేపదే చెబుతూ వస్తున్నానని గుర్తు చేశారు. పరిటాల రవి హత్యకేసులోనూ సాక్షులు ఇలానే చనిపోతూ వచ్చారని పేర్కొన్నారు. అనుమానాలతో కేసును ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించారు. కేసు సీబీఐ పరిధిలో ఉన్నా, సాక్షులను రక్షించాల్సిన బాధ్యతపై మనపై ఉందని సీఎం అన్నారు. సాక్షుల అనుమానాస్పద మృతి దురదృష్టకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వివేకా హత్య జరిగిన రోజు జగన్, భారతిలను హైదరాబాద్ నుంచి పులివెందులకు తీసుకొచ్చిన డ్రైవర్ కూడా చనిపోయిన అంశం ప్రస్తావనకు వచ్చింది. సుదూర ప్రయాణంలో జగన్, భారతీ వివేకా హత్యపై మాటల సంభాషణను డ్రైవర్ విన్నందునే తర్వాత అనుమానాస్పద మృతి చెందారని చర్చ జరిగింది. ఇలా ఇప్పటి వరకు ఆరుగురు చనిపోయారని ప్రస్తావనకు వచ్చింది. 2019, మార్చి 15వ తేదీ తెల్లవారు జామున మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి, తన నివాసంలో దారుణ హత్యకు గురయ్యారు. మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనుండడంతో ఈ హత్య కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఈ హత్య జరిగిన సమయంలో వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. దీంతో ఈ హత్యను నాటి చంద్రబాబు ప్రభుత్వమే చేయించిందని మీడియాలో ప్రకటించారు. అంతేకాదు. ఈ హత్య కేసును సీబీఐకి అప్పగించాలంటూ నాటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా అయితేనే ఈ హత్య వెనుక ఉన్న పాత్రదారులు, సూత్రదారులు బయటకు వస్తారన్నారు. అందుకోసం వైఎస్ జగన్ న్యాయస్థానాన్ని సైతం ఆయన ఆశ్రయించారు. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. దాంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే వైఎస్ వివేకా హత్య కేసును సీబీఐకి అప్పగించాలన్న తన పిటిషన్‌ను కోర్టు నుంచి వెనక్కి తీసుకున్నారు. అలాగే తన తండ్రి హత్య కేసులో దోషులను చట్టానికి పట్టించాలంటూ సోదరుడు సీఎం వైఎస్ జగన్‌ను వైఎస్ వివేకా కుమార్తె కోరింది. ఆ సమయంలో సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన సమాధానంతో ఆమె ఒకింత షాక్‌కు గురైంది. ఆ క్రమంలో ఆమెతోపాటు తన తల్లి, వైఎస్ వివేకా భార్య సౌభాగ్యమ్మ కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో వైఎస్ వివేకా హత్య కేసు సీబీఐ చేతిలోకి వెళ్లింది. అయితే ఈ హత్య కేసులో ప్రధాన సాక్షులుగా ఉన్న ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పద రీతిలో మరణించారు. ఈ నేపథ్యంలో సీఎంచంద్రబాబు స్పందించారు.

# అధికారంలోకి రాలేమని దక్షిణాదిపై బీజేపీ కుట్రలు

మొదటి పేజీ తరువాయి...

ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ, ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన




ప్రశ్నలకు సమాధానం చెబుతూ, మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం. కానీ లెక్కలు చూస్తే ఏడు లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడిరచారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా.? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ, రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫాస్టక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# తూప్రాన్‌లో అభివృద్ధి గాడిన పడేది ఎన్నడు..?

### నిరుపయోగంగా నూతన మార్కెట్ యార్డు సముదాయాలు
### అడ్డగోలుగా ఫుట్ పాత్ కబ్జాలు

**తూప్రాన్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ లో జనసాంద్రత పెరిగి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందనే దాంట్లో ఎలాంటి సందేహం లేదు. ఇందుకు గాను అధికారులు ముందుగానే ప్రణాళిక రూపొందించాలి. నేడు మనం గమనిస్తే తూప్రాన్ పట్టణం అభివృద్ధి చెందుతున్న వాటిలో ఒకటి. చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలు వారి అవసరాల నిమిత్తం తూప్రాన్ కు రాకపోకలు సాగిస్తారు. ప్రజలకు పాదచారులకు ఫుట్ పాత్ ను ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తే కొంతమంది యజమానులు వారి మడిగేల ముందు చిన్న దుకాణాల పెట్టించి వారి నుండి కిరాయి రూపంలో డబ్బులు వసూలు చేసుకుంటూ పబ్బం గడుపు తున్నారు. ఒక్కంటికి చిరు వ్యాపారాలు ఉండడం మంచిదే కానీ, అది ప్రజల రాక పోకలకు వాహన దారులుకు అంతరాయం ఏర్పడకుండా ఉండాలి ఇందుకు మున్సిపల్ అధికారులు చొరవ చూపాలి. గత ప్రభుత్వంలో తూప్రాన్ అభివృద్ధి దృష్ట్యా ప్రధాన రోడ్డు విస్తరించడం జరిగింది, కానీ అది ఇరు పైపుల 50అడుగులు ఉన్నట్టు ఏ కోశానా అగుపడదు, తూప్రాన్ నీట్ నెస్ సిటీగా ఉంచడానికి గత ప్రభుత్వ ప్రతినిధులు ప్రయత్నాలు చేసారనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ దానికి భిన్నంగా మార్కెట్


అస్తవ్యస్తంగా తూప్రాన్ రహదారులు

తయారైంది. వ్యాపార సముదాయాలు క్రమ పద్దతిలో లేక అస్తవ్యస్తంగా తయారైంది. ప్రధాన రహదారులను ఆటో అడ్డాలతో వ్యాపారలతో ఆక్రమించడం ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం లాంటివి నిత్య కృత్యంగా మారింది.

తూప్రాన్ అభివృద్ధిలో భాగంగా వ్యాపారాల నిమిత్తం మార్కెట్ యార్డుల నిర్మాణం జరిగినా వాటిని సరైన క్రమంలో వాడుకోక పోవడం పట్ల నిరసన వ్యక్తం అవుతుంది. ఉదాహరణకు మున్సిపల్ లోని నూతన మార్కెట్ సముదాయం, అంతే కాకుండా టోల్ గేట్ వద్ద ఉన్న వే సైడ్ మార్కెట్ సముదాయం. ముఖ్యంగా కార్య నిర్వహణలో మున్సిపల్ అధికారులు విఫలం కావడం కొట్టొచ్చినట్టు అగుపడుతుంది. ఇక మీదట మున్సిపల్ అభివృద్ధిని రాబోవు భావితరాల


తూప్రాన్‌లో నిరుపయోగంగా మారిన కూరగాయల మార్కెట్


నిరుపయోగంగా ఉన్న వే సైడ్ మార్కెట్..

మనుగడను అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండ, పోలీస్ అధికారులు, మార్కెట్ సముదాయ వ్యవస్థ అస్తవ్యస్తం కాకుండా మున్సిపల్ అధికారులు చొరవ చూపాలి తూప్రాన్ నీట్ సిటీగా ఉండడానికి అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజల ఆకాంక్ష.

## సేవాలాల్ భవన నిర్మాణం చేపట్టండి

- భవన నిర్మాణానికి 40 లక్షల నిధులు మంజూరు
- ఉప్పల్ ఇండస్ట్రియల్ ఎండిని కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**హబ్సిగూడ, మార్చి 7 (నిఘా న్యూస్):** సేవ లాల్ భవన్ నిర్మాణం చేపట్టాలని ఇండస్ట్రియల్ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం కలిశారు. దహబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెలుగు గుట్ట వద్ద 40లక్ష రూపాయల నిధులతో మంజూరైన సేవ లాల్ భవనం నిర్మాణం వెంటనే ప్రారంభించాలని ఇండస్ట్రియల్ ఎండీ విష్ణు వర్ధన్ రెడ్డిని కలిసి మంజూరు కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మ శ్రీ అవార్డు గ్రహీత కేతవత్ సొంలాల్ నాయక్, భూక్యా భీమా నాయక్, రాజు నాయక్, రవి నాయక్, కిషోర్ నాయక్, మాలు నాయక్,పడ్తియ నాయక్, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దశల వారిగా అభివృద్ధి పనులు పూర్తి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మల్లాపూర్, మార్చి 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో 15 లక్షల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేం దుకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మల్లా పూర్ డివిజన్ వాసులు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో జలమండలి డిజియం సతీష్, మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక కాలనీ వాసులు పద్మరెడ్డి, యాదగిరి, ప్రభాకర్ రెడ్డి, ముత్యాలు, అంజయ్య, సోమిరెడ్డి, దశరథ్, రవీందర్, చిన్న, కృష్ణారెడ్డి, వెంకట చారి, జనార్దన్,కుందన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తండా వాసుగౌడ్, ఫైళ్ల ప్రవీణ్, మన్నెం, సత్తిరెడ్డి, సంతోష్ యాదవ్, పరమేష్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, ఉస్మాన్, రఘు, సీతాల వీరస్వామి పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర మరువలేనిది



**రాజేంద్రనగర్, మార్చి 7(నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మైలర్దేవపల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్ లో స్థానికులు సిద్దిరాల సంతోష్ సహకారంతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను శాలువాతో ఘనంగా సంత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ మహిళల హక్కులు, సాధికారిత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అమోఘం అని మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాల్లో విశేషంగా పాల్గొన్న మహిళలను సన్మానించడం గర్వకారణం అన్నారు. మహిళల శక్తిని గుర్తించి, వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంతేకాక,క్లబ్ తరపున భవిష్యత్తులో మహిళా సాధికారతను పెంపొందించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మహిళాలు మాట్లాడుతూ మా సేవను గుర్తించి ఈ సందర్భంగా సన్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సంకృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్ విజయ లక్ష్మి, చెన్నమ్మ, హేమలత, అనిత లక్ష్మి మాధవి,మహిళలు ఆర్పీలు ఆశవర్కర్లు, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ పాఠశాలకు మినరల్ వాటర్ యంత్రం విరాళం

### విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన గుజ్జు రఘు

**మనోహరాబాద్, ఫిబ్రవరి7 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండలంలోని కూచారం జడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థిని, విద్యార్థుల కు పరీక్షా సాధనములుగా ఉన్న పరీక్ష ప్యాడ్లను కంపాక్స్ లు, పెన్నులు, పెన్సీలు, తన సొంత నిధులను వెచ్చించి ఉచితంగా పంపిణీ చేసిన గుజ్జు రఘు. అంతేకాకుండా వేసవిలో స్కూల్ విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు ప్రతి తరగతిలో కుండలను ఏర్పాటు చేశారు. ఇందులో అనుకూలంగా మినరల్ మంచినీరు కావాలని ప్రధానోపాధ్యాయులు కోరడంతో మినరల్ వాటర్ కు కావలసిన ఆర్థిక వనరులను సమకూరుస్తానని హామీ ఇచ్చారు. వేసవి కాలం గడిచే వరకు నీళ్ల పంపిణీ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్, స్కూల్ స్టాఫ్ టీచర్స్, విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, నరసింహులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిరెడ్డి, మధు, నేచర్ ఐకాన్ టీం సభ్యులు, జ్ఞానేశ్వర్, రాజేష్‌లు పాల్గొన్నారు.



# జనరిక్ మందులపై అపోహలు వద్దు

- రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్
- ఘనంగా ప్రధానమంత్రి జన్ ఔషధ్ దినోత్సవం



**శ్రీకాళహస్తి, మార్చ్ 7 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్నంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రధానమంత్రి జన్ ఔషదిక్ కేంద్రం ఆధ్వర్యంలో జన ఔషధ మందులపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి, కార్యదర్శి కోలా ఆనంద్, శ్రీకాళహస్తి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ విజయ లక్ష్మి, శ్రీకాళహస్తి మెడికల్ షాప్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చక్రపాణి మొదలైన వాళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా మధ్యతరగతి పేద ప్రజలకు అనుగుణంగా అతి తక్కువ ధరలో ప్రధానమంత్రి జన్ ఔషధీ మందులు అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ రసాయన, ఎరువుల మంత్రిత్వ శాఖ, ఫార్మసిటికల్స్ అండ్ మెడికల్ డివైస్ బ్యూరో ఆఫ్ ఇండియా వారి సమన్వయంతో గుర్తింపు పొందిన కంపెనీల నాణ్యతకు తగ్గకుండా అతి తక్కువ ధరలో ఎక్కువ నాణ్యతతో మందులు ప్రధానమంత్రి జన్ ఔషధ కేంద్రంలో అందిస్తున్నారు. ఇప్పుడున్న కాలక్రమమైన ఎక్కువ ఖర్చయ్యే బిపి, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు, గ్యాస్ సమస్యలకు, మొదలైన మందులు నాణ్యత కలిగిన తక్కువ ధరలకే అందిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఉపయోగించు కోవాలని పిలుపు నిచ్చారు.

# బారికేడ్ల ఏర్పాటును స్వాగతించిన కాలనీ వాసులు

### అక్రమ పార్కింగ్, అరాచక శక్తుల ఆగడాలను నిరోధించడం పట్ల హర్షం



**కూకట్‌పల్లి, మార్చి7 (నిఘా న్యూస్):** ఆకతాయిలు, అసాంఘిక శక్తుల ఆగడాలతో మహిళలు ఇబ్బంది పడకూడదనే సదుద్దేశ్యంతో కూకట్‌పల్లిలోని మెట్రో ట్రక్ పార్క్ వద్ద లారీలు, బస్సులు, భారీ వాహనాలు నిలుపకుండా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బారికేడ్లు ఏర్పాటు చేసి చాలా మంచి పని చేశారని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు మహిళలు తెలిపారు. శుక్రవారం కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, మహిళలు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో రోడ్డుకు ఇరువైపులా భారీ వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో అత్యవసర సమయంలో కారు కూడా బయటికి వెళ్ళలేని దుస్థితితో ఇబ్బందులు పడుతున్నామని తాము జిహెచ్ఎంసి అధికారులకు ఎమ్మెల్యే కృష్ణారావుకు ఫిర్యాదు చేశామని చెప్పారు. దీనిపై స్పందించి ఎమ్మెల్యే కృష్ణారావు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయానికి వచ్చే దారిలో బారికేడ్లు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా, హెవీ వెహికల్స్ పార్కింగ్ చేయకుండా జిహెచ్ఎంసి వారు బారికేడ్లు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కానీ కొంతమంది సోషల్ మీడియాలో, చానల్స్‌లో దుష్ప్రచారం చేస్తున్నారని, బారికేడ్లు ఏర్పాటు చేయడం వల్ల కాలనీవాసులకు, అపార్ట్మెంట్ వాళ్లకు ఉపయోగమే తప్ప ఎలాంటి ఇబ్బంది లేదని వారు స్పష్టం చేశారు. అక్రమ పార్కింగ్ ను అడ్డుకునేందుకై బారికేడ్లు ఏర్పాటు చేయడంతో తాము ప్రశాంతంగా ఉన్నామని, దీన్ని రాజకీయం చేయొద్దని కోరారు.

# ఇందిరమ్మ కాలనీలో సమస్యల తిష్ట

- నివాసం ఉంటున్న పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలివ్వాలి
- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



**ఖమ్మం, మార్చ్ 7 (నిఘా న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఇందిరమ్మ కాలనీ వాసులు పలు రకాల సమస్యలతో సతమతం అవుతున్నారని, నివాసం ఉంటున్న వారికి ఇండ్ల స్థలాల పట్టాలు ప్రభుత్వం అందించలేదని, ఇంటి నెంబర్లు కేటాయించలేదని, ఇండ్లు ఆన్లైన్ లో నమోదు కాలేదని, వర్షాకాలం వస్తే వరదలతో కాలనీ మునిగి పోతుందని స్థానికులు సిపిఐ(ఎం) బృందం పర్యటన సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రంతో పాటు పట్టణ నాయకులు కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, గుడిమెట్ల మోహనరావు ఇందిరమ్మ కాలనీలో పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రతి సంవత్సరం కాలనీ వరద ముంపుకు గురవుతుందని, వరదలు వచ్చినప్పుడు పునరావాస కేంద్రాలకు తరలించడం, రెండు కేజీల బియ్యం, రెండు దుప్పట్లు ఇచ్చి అదికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు.

వరద నీరు ప్రవహించే వాగులో విపరీతంగా చెట్లు పెరిగాయని, వాగులో పెరిగిన చెట్లు తొలగించి పూడిక తెలియాలని, రేషన్ కార్డులు, వితంతు, వృద్దాప్య పెన్షన్లు అందక పేదవాళ్లు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కాలనీలో నేలకున్న సమస్యలపై మున్సిపల్ అధికారులు స్పందించి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 12వ తేదీన మున్సిపాలిటీ వద్ద జరుగు మహా ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాగేశ్వరరావు, సతీష్ గౌడ్, సతీష్ చారి, భూక్యా వెంకటేశ్వర్లు, రమేష్, ప్రసాద్, లక్ష్మి, మీరాబీ తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రిపై త్వరలో శుభవార్త

### కూకట్ పల్లి వాసులకు భరోసా కల్పించిన మంత్రి దామోదర రాజనర్సింహా
### కాంగ్రెస్ నేత శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం



**కూకట్‌పల్లి, మార్చ్ 7 (నిఘా న్యూస్):** కూకట్ పల్లి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. వీరి విజ్ఞాపనపై మంత్రి దామోదర రాజనర్సింహా స్పందిస్తూ అతి త్వరలోనే నియోజకవర్గం ప్రజలు శుభవార్త వింటారని తెలిపారు. అనంతరం నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టి రేవంత్ రెడ్డి సీఎం పదవి అధిష్ఠించాకే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోనందునే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. ఇదే స్ఫూర్తితో లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.సంజీవరావు, గోపిశెట్టి రాఘవేందర్, మేకల మైకెల్, కోఆర్డినేటర్ తూము సంతోష్ కుమార్, దేవసహాయం రవి, డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, బండిగ నరసింహ, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ధరలో ఉత్తమ వైద్యం

### జనరిక్ ఔషధం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఔషధీ దివస్



**ఉప్పల్, మార్చి 7 (నిఘా న్యూస్):** జనరిక్ ఔషధం ఉత్తమ మైనవి, అపోహలు వద్దని కార్పొరేటర్ గీత అన్నారు. జన్ ఔషధీ దివస్ సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో డిఎంహెచ్ఓ చంద్రశేఖర్‌తో కలిసి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తక్కువ ధరకు జనరల్ మందులు మెడికల్ షాప్‌లో లభిస్తాయని అన్నారు. ప్రతి ఏటా ఔషధీ దివస్‌ని జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ సౌసిల్య రాణి, కరుణ దేవి, కెమిస్ట్ సురేష్, సూపర్వైజర్ భోగ ప్రకాష్, బిఆర్ఎస్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్లా కొండల్ రెడ్డి, శ్యామ్ బంటి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### చిలుకానగర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి




**చిలుకానగర్, మార్చి 7 (నిఘా న్యూస్):** శాఖ పరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 8వ తేదీ శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు దేవేందర్ నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చిలుకానగర్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో దేవేందర్ నగర్, అంబేద్కర్ నగర్, గౌతమి నగర్, రాజీవ్ నగర్, అన్నపూర్ణ కాలనీ, వీరారెడ్డి కాలనీ, ఇంద్రానగర్, జ్యోతి నగర్, కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే హేమ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాయి భవాని నగర్, గాయత్రి హిల్స్, మల్లయ్య నగర్, వాసవి నగర్, రెడ్డిస్ కాలనీ, తిరుమల మెడోస్ సాన్వి అపార్ట్మెంట్స్, హేమ నగర్‌లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## మమ్మల్ని మనమే ప్రోత్సహించుకోవాలి

### జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### జిల్లా మహిళా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, మార్చి 7 (నిఘా న్యూస్):** మహిళా సాధికారిత దిశగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కలెక్టర్, జిల్లా మహిళా అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నేడు జిల్లా కేంద్రాలలో జిల్లా స్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందనీ, శనివారం హైదరాబాద్ లో రాష్ట్రస్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పండగ వాతావరణంలో చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ మహిళకు వ్యక్తిగత, కుటుంబ జీవితం ఉంటుందని, ఉద్యోగ పరంగా చాలామంది మహిళలు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని చెప్పారు. ఒక మహిళకు మరో మహిళే సపోర్ట్ చేయాలన్నారు. మహిళలంతా చైతన్యమై ఏదైనా అవసరం కలిగిన మహిళకు సాయం అందించాలన్నారు. మహిళా దినోత్సవాన్ని కేవలం రెండు రోజులే కాకుండా నిత్యం చేసుకోవాలన్నారు. ఇతర జిల్లాల మహిళలకు మనం స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి మహిళా అధికారులు పురుషులతో సమానంగా కృషి చేయాలన్నారు. అందరికీ మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు.

## వరద ముంపునకు శాశ్వత పరిష్కారం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 7 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు, 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్‌సిసి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్‌సిసి బాక్స్ డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతావాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కాంట్రాక్టర్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐదు రూపాయలకే భోజనం



**అంబర్‌పేట్, మార్చ్ 7(నిఘా న్యూస్):** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల సౌకర్యార్థం బాగ్ అంబర్ పేట్ ఇంద్రప్రస్థ కాలనీ లైబ్రరీ వద్ద 5 రూపాయలకు భోజనాన్ని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అప్రమత్తంగా ముందడుగు వేయాలి

### తెలంగాణ కౌన్సిల్, ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ.వి.బాలకృష్ణారెడ్డి




**హైదరాబాద్, మార్చి 7 (నిఘా న్యూస్):** ప్రతి మహిళ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అవరోధాలను అధిగమిస్తూ అడుగు ముందుకు వేయాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ.వి.బాల కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్‌లోని హైయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో సమావేశహాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.

తెలంగాణ ఇంటెలెక్చువల్స్ ఫోరం వారు అందిస్తున్న ఈ ఏడాది 'మహిళా రత్న పురస్కార్-25'ను తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శీతల్ చౌహాన్ తో పాటు ప్రొ.వి.బాలకృష్ణ రెడ్డిలను అతిథులు సన్మానించి సర్టిఫికెట్ తో పాటు కిరీటంను బహుకరించి అవార్డును ప్రధానం చేశారు. ప్రముఖ యోగ ట్రైనర్, అడ్వకేట్, జాయ్ ఆఫ్ యోగ డైరెక్టర్, సంస్థ ట్రెజరర్ యువి.నాగలక్ష్మి ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రవితేజ, ఓయూ జియోగ్రఫీ అసిస్టెంట్ ప్రొ.డా.అక్తర్ అలీ, సంస్థ కోఆర్డినేటర్లు సి.రాజేందర్ ముదిరాజ్, కుమారి సృజన గౌడ్, రేసు వైష్ణవి, యాసిన్ సభ పాల్గొని ప్రసంగించారు.

### చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌పై

# సీఎం మౌనం వీడాలి




**వలిగొండ, మార్చి 7(నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని దేశ వ్యాప్తంగా దళితులపై దాడులు, హింస పెరిగిందని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం, కెవిపిఎస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినవిధంగా చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పై సీఎం మౌనం వీడాలని తక్షణమే అంబేద్కర్ అభయ హస్తానికి మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో జరిగిన కేవీపీస్ మండల మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సందర్భంగా వారు మహిళల అణిచివేతకు మహిళల గ్యాంగ్ రేపులు అత్యాచారాలు హింస పెరగడానికి మనువాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి విధానాలే ప్రధాన కారణం అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో పురోభివృద్ధి చెందినప్పటికీ చంద్రయాన్ ప్రయోగం జరిగినప్పటికీ నేటికీ కులవక్ష అంటరానితనం కొనసాగడం దేశం సిగ్గుతో తలదించు కోవాల్సి వస్తుందన్నారు. అంటరాని తనాన్ని నేటి ఆధునిక యువతరం ప్రతిఘటించంచాలన్నారు పౌర సమాజ అభ్యుదయ వ్యక్తులు ప్రగతిశీల కాముకులు ఈ ప్రతిఘటన ఉద్యమాల్లో పాల్గొనాలని వారు కోరారు .రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ దళితులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదన్నారు ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం చేసే విధంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలన్నారు. గత ప్రభుత్వం దళిత బంధును అవినీతి మయం చేసిందన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా ఏడాదికి 750 కోట్ల రూపాయల చొప్పున కేటాయించాలన్నారు. దళితులకు అసైన్డ్ చేయబడిన భూములకు సత్వరమే పట్టాలు ఇవ్వాలన్నారు రైతుబంధు రైతు బీమా అసైన్డ్ భూమి హక్కు దారులకు ఇవ్వాలన్నారు కౌలు రైతులకు సైతం రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ళ అద్దెభవనాలకు కిరాయిలు చెల్లించక పోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచిన ప్రభుత్వం వాటిని విడుదల చేయడం లేదన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు ఏళ్ల తరబడి పెండింగ్ ఉన్న ప్రభుత్వ ప్రోత్సాహకాలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు అందాల్సిన ఎక్స్ గ్రేషియో కూడా పెండింగ్‌లో ఉండటం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 11నెలల కిందట దళితులకోసం ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి సర్కార్, రాజ్యాంగం రద్దుకు పరోక్షంగా కుట్రలు కుతంత్రాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కూడా మతోన్మాద మూక దాడులు కుల దురహంకార హత్యలు పెట్రేగిపోతున్నాయని చెప్పారు వాటిని అరికట్టడానికి కులాంతర వివాహితుల రక్షణ చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం మండల కార్యదర్శి కొమ్ము స్వామి పాల్గొన్నారు. మహాసభలో కెవిపిఎస్ మండల అధ్యక్షులుగా ఏటెల్లి నరసింహ, మండల కార్యదర్శిగా వేముల అమరేందర్, ఉపాధ్యక్షులుగా ఈర్లపల్లి నర్సింహా, వేముల లక్ష్మయ్య, సహాయ కార్యదర్శులుగా పోలేపల్లి స్వామి చేగురి నాగయ్య, కోశాధికారిగా గోళ్ళ శివకుమార్ సభ్యులుగా కందుల మత్స్యగిరి, గణేష్, కందుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతున్న క్రీడాకారిణి హెూత్రిశ్రీ




**పీలేరు, మార్చి 7 (నిఘా న్యూస్):** బ్యాడ్మింటన్ క్రీడలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్న పీలేరు పట్టణానికి చెందిన టి.హెూత్రిశ్రీ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తన తండ్రి, మాజీ సైనికుడైన టి.ప్రభాకర్ రెడ్డి జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారుడిగా తన జీవితాన్ని క్రీడకు అంకితం చేయగా, అదే స్పూర్తితో తన కుమార్తె హెూత్రిశ్రీను బ్యాడ్మింటన్‌లో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలని కృషి చేశారు. ఆరవ ఏట నుంచే బ్యాడ్మింటన్‌లో అడుగుపెట్టిన హెూత్రిశ్రీ 2017లో గోపిచంద్ అకాడమీలో జరిగిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ పోటీల్లో పతకం గెలుచుకుంది. రాజమండ్రిలో అండర్-15 విభాగంలో రాష్ట్ర ఛాంపియన్‌గా నిలవడంతో పాటు, అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించి ప్రతిభను ప్రదర్శించింది. 2018లో నెల్లూరులో అండర్-14 విభాగంలో మినీ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌గా నిలిచిన హెూత్రిశ్రీ, ఢిల్లీ, బెంగళూరు, మణిపూర్, ప్రొద్దుటూరు, తిరుపతిలో జరిగిన అండర్-17 పోటీల్లో విజయం సాధించింది. 2019లో ప్రొద్దుటూరు, బెంగళూరులో సౌత్ జోన్ పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రాలను అందుకుంది. బ్యాడ్మింటన్‌లో చూపిన ప్రతిభకు 2019లో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అబ్దుల్ కలాం పురస్కారాన్ని స్వీకరించింది. 2021లో బెంగళూరులో జరిగిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతగా నిలిచిన హెూత్రిశ్రీ, 2024 సెప్టెంబరులో కడప జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో మెరుగైన ప్రదర్శన కనబర్చి చెన్నైలో జరిగే సౌత్ జోన్ పోటీలకు ఎంపికైంది. ప్రస్తుతం కే.ఎం.ఎం ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న హెూత్రిశ్రీ, బ్యాడ్మింటన్‌లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కలలు కనుతోంది. నాకు మా నాన్న ఆదర్శం, స్ఫూర్తి. మా తల్లిదండ్రుల ఆశయం మేరకు దేశానికే గర్వకారణంగా నిలవాలని నా లక్ష్యం. అందుకు ప్రభుత్వం, రాజకీయ నాయకులు మరింత ప్రోత్సాహం అందించాలని హెూత్రిశ్రీ మనవి చేసింది.

## సర్దుబాటు అవగాహనతో సుఖమైన జీవితం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



**ఉప్పల్, మార్చి 7 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, మహిళా సాధికారత విభాగం నుండి డా.ఎన్ రాజశ్రీ సమన్వయకర్తగా వ్యవహరించారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య ద్వారానే నిజమైన సాధికారత సాధ్యమన్నారు. కన్వీనర్ డా.ఎన్ రాజశ్రీ మాట్లాడుతూ ఆర్థిక సాధికారతతో మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడాలని కోరారు. ఆంగ్ల సహాఆచార్యులు డా.జి.తిరుపతయ్య "ఆడపిల్లననీ" అనే గీతం ఆలపించారు. అకడమిక్ కోర్డినేటర్ కె.గీత మాట్లాడుతూ జెండర్ సృహ కలిగి ఉండాలని, స్త్రీ పురుష పరస్పర అవగాహన, సర్దుబాటు, మద్దతు తోనే సహజీవని సాధ్యమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కళాశాలలోని మహిళా సిబ్బందిని ప్రిన్సిపాల్, అధ్యాపకులు సన్మానించుకున్నారు. మహిళా సాధికారత విభాగం నుండి వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, కె.గీత, డా.ఎస్ యమునారాణి, వి.అరుణ, జి.శ్రీదేవి, జి.మమత పాల్గొనగా, అధ్యాపకులు డా.జి.తిరుపతయ్య, పి.విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, డా.వి.చంద్రకళ, పి.ధనలక్ష్మి, పి.వెంకటేశ్వర్లు, భాగ్యలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన మెహెందీ పోటీలలో ఎ.భవాని(బికాం), పి.ప్రనూష (బిఎస్సీ), ఆర్ సంధ్య (బిఎస్సీ), శ్రేయ (బిఏ) లను విజేతలుగా ప్రకటించారు.

## మతి భ్రమించి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

- బిఆర్ఎస్ హయాంలో కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డారు
- ప్రజా పాలనలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే సామెల్ పై బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు హాస్యాస్పదం
- మోత్కూర్ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల



**మోత్కూరు, మార్చి 7 (నిఘా న్యూస్):** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు హాస్యాస్పదమని, ఇసుక దందా,భూ కబ్జాలు బిఆర్ఎస్ హయాంలో జరిగాయని మోత్కుర్ మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు అన్నారు. ఆమె శుక్రవారం మోత్కూరులో పాత్రికేయులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామెల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తు,కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని, బిఆర్ఎస్ హయాంలో దుర్మార్గపు పాలన కొనసాగిస్తే,కాంగ్రెస్ హయాంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు కమీషన్ల కోసం కక్కుర్తి పడి కోట్లాది రూ.లను దుర్వినియోగం చేసి అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు. గత10 ఏండ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డ్,ఒక్క ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు.ఎంపీ చామల కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,ఎమ్మెల్యే మందుల సామేలు ల చొరవతో బిక్కేరు రైతులకు వానాకాలం, యాసంగి పంటలకు గోదావరి జలాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.మోత్కూర్ లో ఆర్టీసీ బస్ డిపో,ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 30 పడకల ఆసుపత్రి,పోస్ట్ మార్టం సౌకర్యం కల్పించేందుకు ఎమ్మెల్యే మందుల సామెల్ కృషి చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులు విస్మరించిన బునాధిగాని కాల్వకు రూ.267 కోట్లు మంజూరు చేయించారని,త్వరలోనే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో బిక్కిరివాగుపై హై లెవెల్ బ్రిడ్జి కి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక మతి భ్రమించి బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అర్థరహిత విమర్శలు మానుకోవాలని, లేదంటే కాంగ్రెస్ కార్యకర్తలు బుద్ధి చెప్పడం ఖాయమని ఆమె అన్నారు.

## మహిళా ఊపాధ్యాయులను సన్మానించిన హెూప్ ఫౌండేషన్




**శేరిలింగంపల్లి, మార్చ్ 7 (నిఘా న్యూస్):** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం, హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాఫీజిపేట డివిజన్ పరిధిలోని గంగారం మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ హజరై, శేరిలింగంపల్లి మండలం విద్యాది కారి ఎస్ వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి మహిళా ఊపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మగాడి విజయం వెనుక ఒక అమ్మ, భార్య, చెల్లి, అక్క ఇలా ఒక స్త్రీ మూర్తి ఉంటారని అన్నారు. వారి త్యాగాలను గుర్తించి వారందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. వసుంధర, పీఆర్‌టీయూ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జోయాలుక్కాస్ ఉమెన్ మేనేజర్ శ్రావణి, ఉష, భీమమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల ఎం.సుభాషా, ఎండీ. యూనుప్, సునీత, సరళ, విజయలక్ష్మి, పద్మావతి, ప్రీతి, కునుమ వేణి, పద్మావతి, స్వన్న, ఝాన్సీ, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రొ.సూర్యకు 'ఉమెన్ ఆఫ్ ది - 25' అవార్డు ప్రధానం



**హైదరాబాద్, మార్చి 7 (నిఘా న్యూస్):** అమెరికా చికాగోకు చెందిన సుబెదర్ అమిర్ అలీ ఖాన్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో గత 30 ఏళ్లుగా మహిళాభివృద్ధి, విద్య వ్యాప్తికి కృషి చేస్తున్న కోటీలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య సూర్య ధనంజయ్ కు 'ఉమెన్ ఆఫ్ ది-25' అవార్డును హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిపుల్ కోడ్ చైర్మన్ జస్టిస్ వామన్ రావు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. సుబేదార్ అమీర్ పీస్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ ఆలీ ఖాన్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, హైకోర్టు న్యాయవాది డా.ధనంజయ్, ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రో.డా.రవితేజ విద్యావేత్తలు ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, యాస్మిన్ కౌసర్, కో-ఆర్డినేటర్లు సీ.రాజేందర్ ముదిరాజ్, సృజన గౌడ్ కుమారి రేషు వైష్ణవి, కుమారి తాసిల్ సభ పాల్గొని ప్రసంగించారు.

## మార్పు సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం



**వైరా, మార్చి 7 (నిఘా న్యూస్):** మార్పు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు దంపతుల 26వ వివాహ వార్షికోత్సవ వేడుకలను వృద్ధ ఆశ్రమం నందు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వైరా మండలం గొల్లపూడి గ్రామం వృద్ధుల విశ్వస వసతి గృహంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ వృద్ధులు మన వారసత్వ సంపదని, తల్లితండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వృద్ధులను గౌరవించటం, ఆదరించడం నేర్పాలని సూచించారు. సామాజిక బాధ్యతతో సేవా గుణం కలిగి ఉండాలని, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని, నిరాశ్రయులైన వృద్ధులకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, గొల్లపూడి వృద్ధుల విశ్వాస వసతి గృహం ఇంచార్జీ పాల్, జ్యోతి, లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంతక్రియలు



**ఇల్లందు, మార్చి 7(నిఘా న్యూస్):** ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామ పంచాయతీ మెయిన్ రోడ్ సెంటర్ లో గల సీతారామ జిరాక్స్ షాప్ ముందు గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. అట్టి విషయాన్ని పోలీస్,రెవిన్యూ శాఖ అధికారులకు సమాచారం అందించడం జరిగిందని సుభాష్ నగర్ కార్యదర్శి తెలిపారు, సిఐ బత్తుల సత్యనారాయణ ఘటన స్థలాన్ని సందర్శించి మృతుని పరిశీలించారు. మరణించిన వ్యక్తి సుభాష్ నగర్ పంచాయితీ పరిధిలో గత కొంతకాలంగా బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు సమీప వ్యాపారస్తులు తెలపగా,అనాధ మృతదేహంగా భావించి సుభాష్ నగర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సదురు మృతదేహాన్ని ఖననం చేయవలసిందిగా అధికారులు ఆదేశించడంతో. అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందంటూ సుభాష్ నగర్ కార్యదర్శి తెలిపారు.



## ఈనెల 10న ఛలో హైదరాబాద్

**వలిగొండ, మార్చి 7(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఈ నెల 10న తెలంగాణ మిలియన్ మార్చ్ డే ను గుర్తు చేస్తూ టి యు జెఏసి ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ నుండి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీని జయప్రదం చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగీశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన శుక్రవారం టి యు జెఏసి సమావేశంలో మాట్లాడుతూ బలి దానాలతో త్యాగాలతో రాష్ట్రాన్ని సాధిస్తే నేటి వరకు ఉద్యమకారులను గుర్తించలేదని ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి రమేష్ కొత్త రామచందర్ గట్టు సుధాకర్ కోయకూర బాబు కానుకుంట్ల పుష్పలత మంటి లింగయ్య మొగిలిపాక నరసింహ జోగు యాదయ్య బట్టు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి అన్నారం మార్కెట్‌కు ఆదాయం చేకూరుస్తాం

### మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, మార్చ్ 7(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాలకవర్గం సమావేశంలో 2025 -26 కి సంబంధించిన బడ్జెట్‌కు ఆమోదం, ప్రతిపాదనలకు తీర్మానం చేసిన పాలకవర్గంపై అధికారులకు పంపిచామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 2025 -26 సంవత్సరానికి సంబంధించి మార్కెట్ పాలకవర్గం హాజరై బడ్జెట్ కి ఆమోదముద్ర వేసి ప్రతిపాదనలను పై అధికారులకు పంపించామని అన్నారు. మార్కెట్‌ను మరింత లాభాల బాటలో నడిపిస్తామని రైతుని సంతోషంగా ఉంచడమే మా ధ్యేయం అని తెలిపారు. వచ్చే మామిడి సీజన్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కనీస సదుపాయాలు కల్పిస్తామని ఇప్పటికే అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రైతులకు, వర్తకులకు సమన్వయము ఉండేలా చూస్తున్నామని అన్నారు. కోహెడ మార్కెట్ కి సంబంధించి ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురు చూస్తున్నామని ప్రాజెక్ట్ డీపీఆర్ ఇప్పటికే పూర్తి అయ్యిందని అన్నారు. పాలన పరంగా అనుమతులు రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సిహెచ్. బాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు, మార్కెట్ కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి



**ఉప్పల్, మార్చి 7 (నిఘా న్యూస్):** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిని శుక్రవారం సాయంత్రం వారి నివాసంలో ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు అరుణ్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని 10డివిజన్లలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. డివిజన్, నియోజకవర్గం కమిటీలు త్వరలో అధ్యక్షుడితో కలిసి పూర్తి చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని పది డివిజన్లో యూత్ కాంగ్రెస్ కమిటీని త్వరలోనే పూర్తి చేస్తామని నియమిస్తామని రాష్ట్ర అధ్యక్షులు కి తెలియజేసినట్లు చెప్పారు. పూర్తి స్థాయిలో యూత్ కమిటీలను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ అధ్యక్షులు జయంత్, యూత్ కాంగ్రెస్ కమిటీ వినేష్, పర్వేష్, రేవంత్, పాషా, సాయి, రఘు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి లీకేజీ

### చోద్యం చూస్తున్న అధికారులు

### సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మందాపురం నరేష్



**మేడ్చల్, మార్చి 7 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధి రావల్ కోల్ గ్రామంలోని శాహజదిగూడలో మిషన్ భగీరథ నీటి లీకేజీ సమస్యను పరిష్కరించాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మందాపురం నరేష్, గ్రామ కార్యదర్శి కొమురయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి లీకేజీ సమస్య కారణంగా కాలనీలో చివరిగా ఉన్న ఇండ్లకు సక్రమంగా నీటి సరఫరా కావడం లేదని తెలిపారు. శాహజదిగూడలోని మల్కపేట వెంకటయ్య ఇంటి వద్ద ఉన్న సీసీ రోడ్డు మధ్యలో నుండి మిషన్ భగీరథ నీరు లీకేజ్ అయ్యి రోడ్డుపై వృధాగా ప్రవహిస్తూ పక్కన ఉన్న వాగులోకి వెళ్తున్నాయన్నారు. దీంతో రోడ్డు పై ప్రయాణించే వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరినట్టు తెలియజేశారు.

# నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు

### వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట, మార్చి 7 (నిఘా న్యూస్):** వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నందున నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులతో యూడీఐడీ, ఇందిరమ్మ ఇళ్లు, ఎల్ఆర్ఎస్, డిఎస్ఆర్, వీసీ పీసీ, సమ్మర్ యాక్షన్ ప్లాన్ అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని రెడ్, ఎల్లో యాబిటేషన్స్‌లలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యం పరంగా మెరుగైన సేవలను అందించాలన్నారు. జిల్లాలోని మాగనూర్,ఉజ్జెల్లి, కొల్పూర్, అడవి సత్యవార్, ఐనాపూర్, తంగిడి, కుసుమూర్తి గ్రామాల్లో తాగునీటి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని ఆయా గ్రామాల కార్యదర్శులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల అధికారులు సైతం రోజూ గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యూడీఐడి పోర్టల్ పై గ్రామ సభలలో అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, కాల్ సెంటర్ల నుంచి దరఖాస్తు దారులందరికి ఫోన్ చేసి ఫీజు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. రోజూ వారీగా ఎల్ఆర్ఎస్ ఫీజు లక్షాన్ని నిర్దేశించుకుని టార్గెట్‌ను పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని సింగారం, మరికల్, ఊట్కూరులో పెద్ద సంఖ్యలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులున్నాయని ఆయా గ్రామాల కార్యదర్శులతో పాటు ఎంపీడీఓలు టార్గెట్ ప్రకారం ఫీజు వసూలు చేయాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ ఫీజు వసూళ్లు ఆశాజనకంగా ఉన్నాయని, కానీ గ్రామీణ ప్రాంతాలలో సరిగ్గా లేవని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లోనూ వేగం పెంచాలని సూచించారు.

# రీ సర్వే, పిజి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై సమీక్ష

### జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి



**కోరుకొండ, మార్చి 7 (నిఘా న్యూస్):** ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు పరిష్కార విధానంలో మార్గదర్శకాలు పాటించేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కోరుకొండ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తో కలిసి కలెక్టర్ అర్జీల పరిష్కార విధానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ.. రీ సర్వే ప్రక్రియ చేపట్టడంతో, అర్జీలు పరిష్కార విధానంలో జవాబు దారీతనం ఖచ్చితంగా పాటించాలని కోరారు. ఇదే క్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు, వాటిని పరిశీలించి పరిష్కారం దిశగా తీసుకున్న చర్యలకు చెందిన పత్రాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అర్జీ దారులు సంతృప్తి చెందేలా పరిష్కరం చేయాలన్నారు. రీ సర్వే సమయంలో ఏటువంటి అంశాలని పరిష్కారం చేస్తున్నాం అని అడుగగా, భూమి కొలతల్లో వత్యాసాలు, జాయింట్ ఎల్పి కోరిలేషన్, 22ఏ, దిద్దుబాటుకు సంబంధించినవి, ఇనాం ల్యాండ్ తదితర వాటికీ సంబంధించి అర్జీలు పరిష్కారం చెయ్యాల్సి ఉంటుందన్నారు. వీటికి సంబంధించి 75 రోజుల్లో పరిష్కారం దిశగా తీసుకున్న చర్యలను చెందిన రికార్డులు అందచేయాలని కలక్టర్ ఆదేశించారు. జవాబుదారీతనం , పారదర్శక విధానంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చెయ్యాలని కలక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. పీజీఆర్ఎస్ ద్వారా రీ సర్వే కి చెందిన 924 అర్జీలను కోరుకొండ మండలంలో పరిష్కారం చేసినట్లు, వాటికీ అనుసంధానం గా రికార్డులు అందచేయాలని పేర్కొన్నారు. ప్రజలు అర్జీలు పరిష్కారం కోసం సంతృప్తి స్థాయి ని పరిగణన లోనికి తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. అర్జీలు పరిష్కారం చేసినా, రీ ఓపెన్ అవుతున్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలు ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, తహసిల్దార్ వి.సుస్వాగతం ఇతర రెవెన్యు సిబ్బంది హాజరయ్యారు.

# విజయవంతంగా విద్యార్థుల కంటి పరీక్షలు

### డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ రాజేంద్రనాథ్



**కింగ్‌కోఠి, మార్చి 7 (నిఘా న్యూస్):** విద్యార్థులకు కంటి సమస్యలు, దూరపు చూపు లోపం, కంటి లోపాలను గుర్తించాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించే కార్యక్రమం ఫిబ్రవరి నెల 17వ తేదీ నుండి ప్రారంభించడం జరిగిందని డి.సి.హెచ్.ఎస్ అధికారి డాక్టర్ రాజేంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కింగ్ కోటి హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో, నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో, మలక్ పేట్ ప్రాంతీయ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. మార్చి నెల 6వ తేదీ వరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. కంటి పరీక్షలు నిర్వహించు కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగిందని అన్నారు. ఆర్‌బిఎస్‌కే వైద్యులు విద్యార్థులను ఆసుపత్రులకు తరలించారని పేర్కొన్నారు. కింగ్ కోటి జిల్లా హైదరాబాద్ ఆస్పత్రిలో తన పర్యవేక్షణలో, కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఏ.సవిత పర్యవేక్షణలో మొత్తం 1411 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా, కంటి వైద్య విభాగపు అధికారిణి (హెచ్ ఓ డి) డాక్టర్ రత్నమాల ఆధ్వర్యంలో 1095 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. మలక్ పేట్ ప్రాంతీయ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యామ్ ఆధ్వర్యంలో 1105 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించడం జరిగిందని వివరించారు.

### పార్టీలు మారి నీతులు చెబుతుంటే...

# ఊసర వెల్లులు సిగ్గు పడుతున్నాయి

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి



**మోత్కూరు, మార్చి 7 (నిఘా న్యూస్):** పదవులకోసం పార్టీలు మారినా వాళ్లు నీతి ముచ్చట్లు చెప్పుతుంటే ఊసరవెల్లులు సిగ్గుపడుతున్నాయని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ అన్నారు. శుక్రవారం మోత్కూర్ పార్టీ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ దొంగలకు దొంగ బుద్దులు వసూలు బ్యాచ్ లకు వసూల్ల మీదనే ఆలోచనలు వస్తాయని,గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పదవులకోసం పార్టీ మారింది ఎవరో అని, 25 సం.రాలుగా ఒకే పార్టీలో పనిచేస్తున్నది ఎవరో అని ఈ ప్రాంత ప్రజలకు తెలుసన్నారు. తనసొంత గ్రామంలో తమఉనికికి భంగంకలుగుతుందని పరోక్షంగా బిజెపి కి సపోర్టు చేసి సొంతపార్టీ ఎంపీటీసీ ని ఓడగొట్టిందిఎవరో కూడా ప్రజలకే తెలుసన్నారు. అంబెడ్కర్ చౌరస్తా అయిన సరే,మలిదశ తొలిఅమరుడు శ్రీకాంత్ చారి విగ్రహంవద్ద అయిన సరే మేముచర్చకు సిద్దమన్నారు. మీ ఎమ్మెల్యేకి రాజకీయ బిక్షపెట్టిన కేసిఆర్‌పై అదే సామెల్ విమర్శలు చేస్తే సాహించేది లేదన్నారు. పది సం. రాలుగా ప్రజలకు ఎట్లాంటి సంక్షేమ పథకాలు అందకపోతే కిశోరన్న నాయకత్వంలో అభివృద్ధి జరుగకపోతే, మీరు ఏమి ఆశించి బిఆర్ఎస్‌లోకి వచ్చారని, తిరిగి ఏమి ఆశించి కాంగ్రెస్‌లో చేరారో ప్రజలకు తెలపలన్నారు. అధికారం ఉన్న లేకున్న పార్టీ పట్ల విశ్వాసం నాయకుని పట్ల నమ్మకంతో పని చేస్తామని,మీలాగా అవకాశవాద రాజకీయాలు చేయమన్నారు. అలాంటి వారు మాపై విమర్శలు చేస్తే ప్రజలే నవ్వుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు కన్వీనర్ కొండ సోంమల్లు, రాష్ట్ర నాయకులు మర్రి అనిల్ కుమార్,నాయకులు గజ్జిమల్లేష్, బయ్యని పిచ్చయ్య, పానుగల్ల విష్ణు, దామోదర్ రెడ్డి నేర్లకంటి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ డైయిరి ఆధ్వర్యంలో పుస్తె మట్టల పంపిణీ

**గన్నేరువరం, మార్చి 7 (నిఘా న్యూస్):** గన్నెరువరం మండలంలోని గునుకు లా కొండాపూర్ గ్రామంలో కరీంనగర్ పాల ఉత్పత్తి దారుల డైయిరి చైర్మన్ జాగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పుస్తమట్టల పంపిణీ సంపంగి కొమురయ్య, పోచవ్వ కుమార్తె పుస్తె మట్టలు ఇవ్వడం జరిగింది. కరీంనగర్ డైయిరి పాడి రైతులకు సంక్షేమ పథకాలు అందించడంలో కరీంనగర్ డైయిరి నెంబర్ వన్ గా నిలిచింది. రైతులు పాడి ఉత్పత్తిదారులు వినియోగించుకోవాలని, డైయిరి చైర్మన్ జాగిరి శ్రీనివాస్ గౌడ్, సూపర్వైజర్ ధనుర్భాన్, నేలపట్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆలయంలో డిఎల్‌పిఓ పూజలు



**గన్నేరువరం, మార్చి 7(నిఘా న్యూస్):** గన్నేరువరం మండలంలోని పారువెల్ల గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయాన్ని డిఎల్‌పిఓ హరి కిషన్ మండల ఎంపీడీవో శ్రీనివాస్, పారువెల్ల గ్రామ కార్యదర్శి సుష్మ ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగింది. వీరికి ఆలయ అర్చకులు రవి ప్రకాష్ శాలువాలు కప్పి సన్మానించారు. వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని ఆలయ కమిటీ చైర్మన్ బద్దం తిరుపతి రెడ్డి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ విద్యార్థినిలకు పోలీసు విధులపై అవగాహన

### పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్



**చంద్రగిరి, మార్చి 7 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ లో విధి నిర్వహణ గురించి మహిళ సాధికారత వారోత్సవాల్లో భాగంగా పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా విద్యార్థులకు పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్ అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా సాధికారత వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థినులకు పోలీస్ స్టేషన్‌లోని విభిన్న విభాగాల గురించి తెలిపారు. మహిళా భద్రత, అత్యవసర వ్యవస్థ, భద్రతా యాప్‌ల ఉపయోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసులు తమ విధుల్లో ఉపయోగించే ఆధునిక ఆయుధాలు, కమ్యూనికేషన్ పరికరాలు, సెఫ్టీ గాడ్జెట్‌లు, మిషనరీ సామగ్రి గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెల్ప్‌లైన్ నంబర్లు, స్వీయరక్షణ పద్ధతులపై మెలుకువలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినులకు నైతిక విలువలు, ధైర్యసాహసాలు, లైంగిక వేధింపులను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు,సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు మరింత ప్రగతి సాధించాలి : మేయర్



**విశాఖపట్నం, మార్చి 7 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పూర్వకాలంలో ఇంటి గడప దాటని మహిళలు ఈరోజు ఏ రంగంలోనైనా అగ్రగామినులని సైన్యము నుంచి సైన్స్ వరకు వ్యవసాయం నుండి వ్యాపారం వరకు కవిత్వం నుండి క్రీడల వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు.

## రికార్డ్ అసిస్టెంట్లకు విఎల్‌ఓగా అవకాశం కల్పించాలి



**మోత్కూరు, మార్చి 7 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్టంలో 10,954 రెవిన్యూ గ్రామాలకు విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టులు మంజూరు చేస్తూ క్యాబినెట్ లో ఆమోదం తెలపడం పట్ల,ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రికార్డ్ అసిస్టెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి వీరన్న హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మోత్కూర్‌లో ఆయన మాట్లాడుతూ రాష్టంలో 2,700 మంది రికార్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారని, వారికి 10 సం.రాల అనుభవం ఉన్నందున విలేజ్ లెవల్ ఆఫీసర్ గా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా 61 సం.రాల వీఆర్ఏ వారసులకు ఉద్యోగం కల్పించాలని, పోస్టింగ్ అలాట్ కానీ 100 మంది రికార్డ్ అసిస్టెంట్ లకు తక్షణమే ఆర్డర్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుంగ చరణ్ రాజ్, బాలస్వామి, స్వామి, జ్యోతి, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ అండ్ హెల్త్... గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ



**వికారాబాద్, మార్చి 7 (నిఘా న్యూస్):** వైద్య ఆరోగ్య శాఖలోని గెజిటెడ్ అధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్లు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ హెల్త్ ఎడ్యుకేటర్స్, అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏ.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసులు డిప్యూటీ డెమో, డి పి హెచ్ ఎన్ ఓ చండీశ్వరి, ఆఫీస్ సూపరింటెండెంట్ నర్సింలు, హెల్త్ ఎడ్యుకేటర్లు రేణు కుమార్, రజిత, రాజేశ్వరి, శాంత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ మహిళా ఇన్స్పైర్ అవార్డు అందుకున్న హాస్టల్ వార్డెన్



**మోత్కూర్, మార్చి 7 (నిఘా న్యూస్):** మోత్కూర్ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ అధికారి డి.రాజాలు భాయ్ జాతీయస్థాయి మహిళా ఇన్స్పైర్ అవార్డును అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాదులోని బిర్లా టెంపుల్ భాస్కర ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాన్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి సినీ నటుడు సుమన్ తల్వార్, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, బాపు బొమ్మ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీనటి, కే దివ్యవాణి చౌదరి చేతుల మీదుగా జాతీయ మహిళా ఇన్స్పైర్ 2025 అవార్డును రాజాలు భాయ్ అందుకున్నారు. ఈ సందర్భంగా రాజాలు భాయి మాట్లాడుతూ ఈ అవార్డు జాతీయస్థాయిలో అందుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి



**తాండూరు, మార్చి 7 (నిఘా న్యూస్):** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి మహిళలకు భరోసా కల్పించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బషీరాబాద్ మండల తహసీల్దార్ వై.వెంకటేష్ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇచ్చు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి హాజరై వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. తహసీల్దార్ వై.వెంకటేష్ మాట్లాడుతూ 90మందికి కళ్యాణ లక్ష్మి, 8మందికి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల 20న... గోకవరంలో చట్టాలపై అవగాహన సదస్సు

### మానవ హక్కుల ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బత్తిన



**గోకవరం, మార్చి 7 (నిఘా న్యూస్):** వివిధ చట్టాలపై అవగాహన కార్యక్రమం ఈనెల 20 న గోకవరంలో ఏర్పాటు చేయడం జరిగిందని సమాచార హక్కు సంఘం, మానవ హక్కుల ఫౌండేషన్ తూర్పుగోదావరి జిల్లా జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ తెలిపారు. ఈ అవగాహన సదస్సు గోకవరంలోని మండల మహిళా సమైక్య కార్యాలయం సమావేశహాల్‌లో నిర్వహించడం జరుగుతుందని బత్తిన రామకృష్ణ కోరారు. చట్టాలపై అవగాహన కార్యక్రమంలో మానవ హక్కుల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. బొడ్డపాటి దాసు, జై భారత్ జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డా. బీహెచ్ సుమిత్రా నందన్ ఇరువురి ఆదేశాలతో తూర్పు గోదావరి జిల్లా సమాచార హక్కు సంఘం, మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు మనవడు టంగుటూరి శ్రీరామ్, విశాఖపట్నం నుండి ఆ. ప్ర. రాష్ట్ర మానవ హక్కుల ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె ఇందిరా ప్రియదర్శిని ఈ సమావేశంలో హాజరు కానున్నారు. మండలంలోని వివిధ శాఖల ముఖ్య అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరవుతారని వివిధ మండలాలకు చెందిన ప్రజలు చట్టాలను తెలుసుకోవాలని మొన్న ప్రతి ఒక్కరు ఈ సమావేశానికి హాజరు కావాలని జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ పిలుపు నిచ్చారు.

## మహిళల సమానత్వం...

# ఇంటి నుండే ప్రారంభం కావాలి






- ఇంటికి వెలుగు రావాలంటే బాలికా విద్యను ప్రోత్సహించాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు కాంతి వల్లూరు

**సంగారెడ్డి, మార్చి 7 (నిఘా న్యూస్):** మహిళా సాధికారతకు విద్యా పునాదిఅవుతుందని జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెలుగు తీసుకురావాలంటే బాలికల విద్యను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసి పనిచేయాలని ఆమె సూచించారు. ఇంట్లోనే లింగ సమానత్వం కల్పించాలని సూచించారు.బాలురు, బాలికలను సమానంగా చూసి చిన్నతనం నుంచే గౌరవం, సమానత్వం అనే భావాలను ప్రతి తల్లి ప్రోత్సహించా లన్నారు. ప్రతి రంగంలో మహిళల పాల్గొనడం అవసరమన్నారు. మహిళలు విద్య, ఉపాధి, రాజకీయాల్లో మరింతగా ప్రాతినిధ్యం పెంచుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో మహిళలు నాయకత్వ స్థానాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. పురుషులతో పాటు మహిళలు ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. విద్య మహిళా సాధికారతకు పునాది. ఒక బాలికకు విద్య అందిస్తే, అది మొత్తం కుటుంబానికి ఉపయోగ పడుతుందని కలెక్టర్ అన్నారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు ఉత్తమ విద్యను అందించేందుకు అవసరమైన స్వేచ్ఛ, వనరులు ఇవ్వాలని కోరారు. కేజీబీవీలు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్షేత్రంలో మహిళలకు మరింత ప్రోత్సాహం కుటుంబాలు మహిళలను ఉపాధిలోకి వెళ్లేందుకు ప్రోత్సహించాలనీ, మహిళలకు గౌరవం, భద్రత కల్పించాల్సిన బాధ్యత కూడా సమాజానిదని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యం, పోషణపై ప్రభుత్వం దృష్టిగర్భిణులు, ప్రసూతులు, బాలికలకు పోషకాహారం అందించేందుకు ప్రభుత్వ చర్యలుకొనసాగుతున్నాయని, మహిళల్లో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు, ఉపాధి అవకాశాలను పెంచేందుకు, విద్యా, ఆరోగ్య పరంగా వారిని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వ పథకాలు అమలులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా వారిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, జనని సురక్షా యోజన వంటి పథకాలు తల్లుల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఉపయోగపడుతున్నాయని వివరించారు.ఈ కార్యక్రమానికి డీఆర్వో పద్మజా రాణి, జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి, పీడీ డీఆర్డీఏ జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి వసంత కుమారి, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థినులు తదితరులు హాజరయ్యారు.

## జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ విడుదల

### శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ



**కోరుకొండ, మార్చి7 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయ ఆత్మీయ సమావేశం కోరుకొండ ఆదిత్య ఫంక్షన్ హాల్ నందు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ పిఠాపురంలోని చిత్రాడలో మార్చి 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జనసేన పార్టీకి ఎంతో ఆదరణ ఉందని,ఈ ఆదరణ అంతా మన అధినేత పవన్ కళ్యాణ్ వ్ల సాధ్యమైందన్నారు. ఆ స్థాయిని మన మందరం మరింత పెంచే విధంగా ప్రతి జనసైనికుడు మెలగాలని ఆయన ఆకాంక్షించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే జనసేన పార్టీని స్థాపించి, నేడు ప్రజల సమస్యలను తీర్చే స్థాయికి ఎదిగారన్నారు. జనసేన పార్టీ దశాబ్దం పాటు ఎన్నో కష్టనష్టాలను భరించి, ఈరోజు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో పవన్ కళ్యాణ్ కృషి ఎంతో ఉందని తెలియజేశారు. పిఠాపురంలో జరిగే ఈ ఆవిర్భావ దినోత్సవానికి రాజానగరం నియోజకవర్గం నుండి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, మెగా అభిమానులు పాల్గొని ఈ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ను జనశ్రేణులతో కలిసి ఆవిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## రెయిన్బో పాఠశాలపై కఠిన చర్యలకు ఎమ్మెల్యే ఆదేశం

- పాఠశాలలో విద్యుత్‌షాక్‌తో గాయపడిన బాలికకు సాయం చేస్తాం
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, మార్చి 7 (నిఘా న్యూస్):** కరెంట్ షాక్‌తో విద్యార్థికి తీవ్ర గాయాలు.ఆలస్యంగా వెలుగులోకి ఘటన.కరెంట్ షాక్ తో విద్యార్థి తీవ్రంగా గాయపడిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చందానగర్ లోని రెయిన్బో స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న గౌరీ(12) స్నేహితురాలితో కలిసి ఆడుతుండగా షటిల్ కాక్ విద్యుత్ తీగలపై పడింది. ఇనుపరాడు సహాయంతో కాక్ తీసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాకు గురైంది.షాక్ కు గురైన గౌరీని స్థానికులు గమనించి హాస్పిటల్ కు తరలించారు. ఇట్టి విషయం తెలుసుకొని సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి తల్లిదండ్రులను, బంధువులను పరామర్శించిన ప్యాక్ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్యాక్ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జరిగిన ఘటన చాలా దురదృష్టకరం, చాలా బాధాకరం, బాలిక ఆరోగ్యం పై అరా తీయడం జరిగినది, మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తానని, తప్పకుండా న్యాయం చేస్తామని, పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి సరైన న్యాయం చేస్తామని, అధైర్య పడవద్దు అని, తన వంతు సహాయ సహకారాలు ఉంటాయి అని ,న్యాయం జరిగెల చూస్తామని, నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకువలని, అధికారులను ఆదేశించడం జరిగినదని, ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ఎల్లమయ్య, ఓ వెంకటేష్, హన్మంత్, నరేందర్ బల్లా,యశ్వంత్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణకు..

# ముందస్తు చర్యలపై కలెక్టర్ సమీక్ష



**సిద్దిపేట, మార్చి 7 (నిఘా న్యూస్):** జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హీట్ రిలేటెడ్ అనారోగ్యం, ఎండ తీవ్రతతో వచ్చే ఆరోగ్య సమస్యల పైన, జిల్లాల అధికారుల సమన్వయ సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్‌తో కలిసి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలకు ప్రస్తుతం ఎండలు వీస్తున్న సమయంలో ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా, ముందస్తుగా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. తీవ్రమైన ఎండ, వడ గాల్పులు వీస్తున్న సమయంలో ప్రయాణం చేసిన, ఎండలో పని చేసిన వడదెబ్బ తగులుతుంది. వడదెబ్బ లక్షణాలను తెలిపారు. తీవ్రమైన తలనొప్పి. నాలిక ఎండిపోవడం నాడీ వేగంగా కొట్టుకోవడం. అధిక దాహం శరీరంలో నీరు కోల్పోవడం, వాంతులు విరోచనాలు పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మార్క స్థితిలో వడదెబ్బకు గురైన వ్యక్తిని నీడ ప్రదేశానికి చేర్చాలి. శరీరాన్ని చల్లటి నీటిలో ముంచిన గుడ్డతో శరీరం తుడవాలి. వడదెబ్బకు గురి అయిన వ్యక్తికి మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, లేదా ఓఆర్ఎస్ ద్రవం లేదా ఉప్పు పంచదారతో కలిపిన నీటిని త్రాగించాలి. ప్రథమ చికిత్స చేసిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి పల్లె, బస్తి దవాఖాన లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలి. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎండ తీవ్రత ఉన్నప్పుడు బయట తిరగకుండా ఉండడము, ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నప్పుడు బయటకు వెళ్లినప్పుడు తలకు టోపీ, గొడుగు, రుమాల్ సహాయం తీసుకోవాలి. తప్పనిసరి పరిస్థితిలో ప్రయాణం చేసినప్పుడు మజ్జిగ నిమ్మరసం, ఓఆర్ఎస్ వెంట తీసుకువెళ్లాలి. ముఖ్యంగా పిల్లలు ఎండ తీవ్రత ఉన్నప్పుడు బయటకు వెళ్లడం, గాని ఆడుకోవడం గానీ చేయకుండా ఉండాలి, పిల్లలు నీడ ప్రదేశంలో ఆడుకోవడం మంచిది. ఆరు నెలలోపు శిశువులకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలి. సాధ్యమైనంత వరకు కాటన్ దుస్తులు ధరించడం మంచిది. నీరు, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవడం మంచిది. ఇంటిలోనికి వడగాల్పులు, ఎండ తీవ్రత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్య సిబ్బందికి తగు సలహాలు సూచనలు అందజేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వడదెబ్బకు గురి అయిన వ్యక్తిని ఏమాత్రం ఆలస్యం చేయకుండా చికిత్స అందించాలని, కావలసిన మందులన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పల్లె, బస్తీ దవాఖానలో అందుబాటులో ఉంచుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. వడదెబ్బకు సంబంధించిన మరింత సమాచారం కోసం దగ్గరలోని ఆశ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణరావు, డాక్టర్ రేవతి, డాక్టర్ శ్రీనివాస్,డిప్యూటీ డీఎంహె హెచ్ ఓ, లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు.

## వరంగల్ పోలీస్ కమిషనర్‌గా సన్ ప్రీత్ సింగ్




**వరంగల్, మార్చి 7 (నిఘా న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ సింగ్ 2011 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందినవారు. 2012 సంవత్సరంలో ములుగు ఏఎస్పీ వరంగల్ రూరల్ ఓఎస్డి గా పని చేశారు అనంతరం ఎల్‌బి నగర్ డిసిపీ గాను ఎస్పీగా జగిత్యాల్ లో పనిచేశారు. ప్రస్తుతం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ బదిలీ అయినారు.

## దోమల నివారణకు డ్రోన్ సాయంతో పిచికారి



**నాచారం, మార్చి 7 (నిఘా న్యూస్):** నాచారం పటేల్ కుంట చెరువులో పేరుకు పోయిన గుర్రపు డెక్క వల్ల తీవ్రమైన దోమల సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల నివారణ కోసం శుక్రవారం కార్పొరేటర్ శాంతి ఆధ్వర్యంలో ఎంటమాలజీ విభాగము అధికారులు పటేల్ కుంట చెరువులో డ్రోన్ యంత్రం సహాయంతో దోమల నివారణ రసాయనాలను పిచికారి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా గుర్రపుడెక్క తొలగించే పనులను అధికారులు చేపట్టాలని కోరడమైనది. చెరువుకు ఆనుకుని ఉన్న మసీదులో రంజాన్ మాసం సందర్భంగా పెద్ద ఎత్తున ప్రార్థనలు జరుగుతాయి కాబట్టి దోమల సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఎ ఈ రమేష్ ,సూపర్వైజర్ నర్సింగ్ రావు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్, జియా సంతోష్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ ఔషధం ఉత్తమం : ఎమ్మెల్యే బండారి





**కాప్రా, మార్చి 7 (నిఘా న్యూస్):** జనరిక్ ఔషధం ఉత్తమం, అపోహలు వద్దు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. జన్ ఔషధీ దివాస్ సందర్భంగా జమ్మిగడ్డ పీ.హెచ్.సి లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తక్కువ ధరకు జనరిక్ మందులు మెడికల్ షాప్ లో లభిస్తాయి అని ఆయన అన్నారు. ప్రతి ఏటా ఔషధీ దివస్ ను జరుపుకోవడం అభినందనీయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సుప్రియ, డాక్టర్ విజయ రాణి, లక్ష్మి నారాయణ, కాసం మైపాల్ రెడ్డి, కుమార్ స్వామి, సిసిఎస్ ఎంపల్లి పద్మా రెడ్డి, షేర్ మణమ్మ, కోడూరు మురళి పంతులు, రహీమ్, శోభా రెడ్డి, బేతాళ బాలరాజు, యాకయ్య, రాజిరెడ్డి, మాట్లగిరి, చిన్నారావు, సాంబశివారెడ్డి, తిరుమలయ్య, సత్తమ్మ, స్టాఫ్ నర్స్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డితో కుమ్మక్కై రైతుల కడుపులు కొట్టొద్దు

**తొమ్మిది నెలల్లోనే అపకీర్తిని గడించిన ఎమ్మెల్యే బొజ్జల**

**మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు**



**శ్రీకాళహస్తి, మార్చి 7 (నిఘా న్యూస్):** ఓటేరు చెరువు కు శ్రీకాళహస్తి రైతులకు ఉన్న భూములకు ఎలాంటి సంబంధం లేకున్నా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో కుమ్మక్కై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి రైతులు కడుపులు కొట్టే విధంగా వ్యవహరించడం తగదని మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు మండిపడ్డారు. 1906 బ్రిటిష్ నాటి రికార్డులు ప్రకారం చెరువు కాదని, పుంజు పొలం అని అయితే దీన్ని మసిబూసి మారేడు కాయ చేస్తూ రైతుల కడుపు కొడుతుంటే తాను అండగా నిలబడుతుంటే దుష్ప్రచారాలు చేస్తూ, చాడీలు చెప్పి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డికి వంతు పాడడం తగదన్నారు. ఇకపై ప్రతివారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వ్యవహారాలకు సంబంధించి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పర్మిషన్ తో వెల్లడిస్తామని, టిడిపిని కాళహస్తి ప్రజల్ని కాపాడుకోవడమే తమ లక్ష్యం అన్నారు.

వాస్తవ రికార్డులను పత్రిక ముఖంగా పూర్తి వివరాలను వెల్లడించామని అయినప్పటికీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో మ్యాచ్ ఫిక్సింగ్ అయి అసెంబ్లీలో శ్రీకాళహస్తి రైతులుకు అన్యాయం జరిగే విధంగా ప్రశ్నించడం గమనిస్తే ఓట్లు వేసిన కాళహస్తి ప్రజలు కన్నా చెవిరెడ్డి మాటే వేద వాక్కుగా వ్యవహరించడం అత్యంత దారుణమన్నారు. సర్వేనెంబర్ 376లో ఓటేరు చెరువు, సర్వే నెంబర్ 370లో కసిం కాలువ, 377లో శ్రీకాళహస్తి రైతుల పొలాలు ఉన్నాయని వీటికి సంబంధించిన పక్కా రికార్డు కూడా ఉందన్నారు. 1906లోనే బ్రిటీష్ హయాంలో 377 లోని భూములు పుంజీ భూములుగా రికార్డు అయి ఉందని పక్కా రికార్డులను తారుమారు చేయలేరన్నారు. చాడీలు చెప్పి పబ్బం గడుపుకునే విధంగా సుధీర్ రెడ్డి వ్యవహరించడం తగదన్నారు. తాజాగా ఈ భూములు రామ చంద్రారెడ్డికి చెందినవని పుకారు పుట్టిస్తున్నారని, ఆయన తరపున తాము కమీషన్ తీసుకొని వ్యవహరిస్తున్నట్టు ఆరోపణ చేస్తున్నారని,ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. తమకు రామచంద్రారెడ్డికి ఎలాంటి సంబంధం లేదని, మరోసారి ముసుగు వేసుకోవాల్సిన దుర్గతి తమకు పట్టలేదని స్పష్టం చేశారు. చెరువులు రక్షించి, నీటి వనరులు కాపాడాలన్న లక్ష్యం నిజంగా సుధీర్ రెడ్డి కి ఉంటే తుమ్మలగుంట చెరువులో వేసిన రోడ్ల కథ ఏమిటి,అనేక చెరువులు కాలువలు ఆక్రమించిన వారిని ఎందుకు ఉపేక్షిస్తున్నారని ప్రశ్నించారు. గత 40 ఏళ్లగా ప్రజాసేవలో తూర్పు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి చేశామని, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పని చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పర్మిషన్లు తీసుకొని ఇకపై వారం వారం ఎమ్మెల్యే పనితీరుపై మీడియా ముఖంగా ప్రజలకు వాస్తవాలు తెలియ జేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీని కాపాడుకోవడం నియోజకవర్గంలో అవినీతి జరక్కుండా చేయడమే లక్ష్యంగా తాము పని చేస్తామన్నారు. అసెంబ్లీలో ప్రశ్నించినంత మాత్రాన రైతుల భూమి రైతులకు కాకుండా పోతుందా, రికార్డులు ఎవరు తారు మారు చేయలేరని స్పష్టం చేశారు. చిన్నతనంలోనే ఎమ్మెల్యే కావడం అదృష్టమని అయితే మీ ప్రవర్తనతో గతంలో ఉన్న వారే మేలు అనే విధంగా 9 నెలలకి అనిపించారని, మీ కుటుంబానికి ఉన్న మంచి పేరు నిలబెట్టే విధంగా నడుచుకోవాలని హితవు చెప్పారు. చాడీలు చెప్పే విధానాన్ని మానుకొని విజ్ఞతతో వ్యవహరించకపోతే తాము ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ కు ఇక్కడ జరుగుతున్న విషయాలు అన్నిటిని తెలియజేసి అన్ని విషయాలు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి ప్రజలే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాలకు చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే సత్రవాడముని రామయ్య, వంజవాకం గురు దశరథం, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కన్నయ్య నాయుడు, కరుణాకర్ నాయుడు, చెంచు కృష్ణయ్య, ప్రసాద్ నాయుడు, నారాయణ యాదవ్, మాజీ కౌన్సిలర్ లు అంజూరు సుధాకర్, ప్రసాద్ నాయుడు, కిషోర్, సర్పంచ్ బాలాజీ నాయుడు, మాజీ సర్పంచ్ హరి నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ వేడుకలకు మంత్రి పిఏ తంబూరు హాజరు

**ఖమ్మం, మార్చి 7(నిఘా న్యూస్):** రంజాన్ మాసం సందర్భంగా 60వ డివిజన్ రామన్నపేటలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇబ్రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

**ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్**



**బెల్లంకొండ, మార్చి 7 (నిఘా న్యూస్):** ఎండాకాలం తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, సేజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు శుక్రవారం క్రోసూరు మండలం గుడిపాడు ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ఎండలు తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని,గొడుగు వాడితే మంచిదన్నారు. మజ్జిగ, కొబ్బరి నీళ్లు అధికంగా తీసుకోవడం మొదలు పెట్టాలన్నారు. తేలికపాటి ఆహారం తీసుకోవాలి అన్నారు. మసాలా ఆహారానికి దూరంగా ఉండాలని తరచు మంచినీళ్లు త్రాగటం చేయాలని పేర్కొన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ/చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ నీరు/ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం త్రాగవచ్చు అన్నారు వడదెబ్బకు గురైన వారిని చల్లని నీటితో ముంచిన తడిగుడ్డతో శరీరం అంతా తుడుస్తూ ఉండాలి. శరీర ఉష్ణోగ్రత నూట ఒక్క డిగ్రీలకు కంటే తక్కువ స్థాయికి వచ్చేవరకు ఈ విధంగా శరీరాన్ని తుడుస్తూ ఉండాలి. వడదెబ్బకు గురి అయిన వారి ఆరోగ్య పరిస్థితిలో ఆశించిన మార్పు లేనిచో శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు. పని ప్రదేశాలు మధ్య చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు బాగా ఎండల తీవ్రత పెరుగుతున్న సమయంలో పరీక్షల ప్రారంభం కావడంతో పిల్లలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని శాంసన్ తెలిపారు దోమల వ్యాప్తి, నీటి కాలుష్యం కారణంగా ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో సచివాలయ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని, నీరు కలుషితమైనట్లు గుర్తిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీళ్ళ విరోచనాలు పట్ల ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు నిర్మాణం చేస్తున్న కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఝాన్సీ, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నాభిశిలజి యాగశాలలో ఎంపీ పూజలు

**డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందినితో కలిసి ఆధ్యాత్మిక వేడుకకు హాజరు**



**చింతకాని, మర్చి 7(నిఘా న్యూస్):** పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పొద్దుటూరులో బోనాల వేడుకకు హాజరయ్యారు. బొడ్రాయి, ముత్యాలమ్మ అమ్మవారి పున:ప్రతిష్ఠ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందినితో కలిసి నాభి శిల వద్ద, యాగశాలలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులంతా పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు కూరపాటి కిషోర్, కానుగుల రాధాకృష్ణ, గుడిపూడి రజినీకాంత్, కిలారు మనోహర్, కన్నెబోయిన సీతారాములు, మేడా వెంకట్రావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలతో కలిసి వేంకటేశ్వర స్వామికి ఎంపీ పూజలు

**ఎర్రుపాలెం, మార్చి 7(నిఘా న్యూస్)** జమలాపురంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శిఖర ప్రతిష్ఠ వేడుకకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శుక్రవారం హాజరయ్యారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి స్వామివారి ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి దేవస్థానం మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా గ్యాస్ రీఫిలింగ్ అమ్మకాలు

- డొమెస్టిక్ సిలిండర్ల నుండి చిన్న సిలిండర్లలోకి మార్పు
- ఒక్కో సిలిండర్‌ను 350రూపాయలకు విక్రయిస్తున్న వైనం
- వాటాలు పంచుకుని ముఖం చాటేస్తున్న అధికారులు



**శామీర్‌పేట, మార్చి 7 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లాలో అధికారుల పనితీరు చాలా విడ్డూరంగా ఉందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. జిల్లాలో ఏ రహదారిలో చూసినా బిజినెస్ పేరిట ప్రాణాలను కోల్పోయే స్థితిలో ఉన్నా కూడా ఏం మాత్రం లెక్క చేయకుండా ధనార్జనే ధ్యేయంగా ముందు సాగుతున్న వ్యాపారం డొమెస్టిక్ సిలిండర్లను బ్లాక్ లో కొనడం. అందులోనుండి చిన్న సిలిండర్లలో రెండు కిలోల చొప్పున నింపి బయట 350 రూపాయలకు విక్రయించడం ఇలాంటి బిజినెస్ వల్ల వారి ప్రాణాలకే కాకుండా పక్కన నివసించే వారి ప్రాణాలకు కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. విషయం తెలిసినా అవన్నీటిని ఏమాత్రం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నారు. ఈ బిజినెస్ మాన్ లు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన కరువు అని స్థానికులు అధికారుల పనితీరుని చూసి చేతులెత్తి మొక్కుతున్నారు. అంతకుమించి మేము ఏమి చేయలేమని, స్థానికులుగా దిన దిన గండంగా మా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నామని కన్నీటి పర్యంతమవుతున్నారు. స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ బ్లాక్ దందా నడిపించే యజమానులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 15ఏళ్లుగా.. పూర్తి కాని మూసీ నదిపై చేపట్టిన బ్రిడ్జి

- గోల్నాక- కృష్ణానగర్ మార్గంలో నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం
- 2011లో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి






**అంబర్‌పేట, మార్చ్ 7(నిఘా న్యూస్):** గోల్నాక లక్ష్మీ టాకీస్ నుండి కాచిగూడ కృష్ణానగర్ వరకు మూసీ నదిపై నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి పనులు ఏళ్లు గడుస్తున్నా ముందుకు సాగడం లేదనే ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని అప్పట్లోనే జిహెచ్ఎంసి ఈ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి తగినన్ని నిధులను కేటాయించింది. 2011 ఆగస్టు 21వ తేదీన అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే కిషన్ రెడ్డి లు కృష్ణానగర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

అయితే ఈ శంకుస్థాపన జరిగి దాదాపు పదిహేనేళ్లు గడుస్తున్న జిహెచ్ఎంసి ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను ఇంతవరకు చేపట్టలేదు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే హర్రాస్ పెంట నుంచి అలీ కేఫ్ కు వెళ్లే వాహనదారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. అదేవిధంగా గోల్నాక చౌరస్తా మీదుగా ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. ఏళ్లు గడుస్తున్న ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు ఒక అడుగు ముందుకు సాగక పోవడంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి కావడంతో పైనుండి వాహనాల రాక పోకలకు అనుమతించారు. అప్పటినుండి గోల్నాక చౌరస్తాపై మరింతగా వత్తిడి పెరిగి నిత్యం ట్రాఫిక్ జాం ఏర్పడుతుంది. ఈ పరిస్థితుల్లో కృష్ణానగర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వాహనాల రాక పోకలకు ఎంతో సౌకర్యంగా ఉండేదని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి కృష్ణానగర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు యుద్ధ ప్రాతిపదికన శ్రీకారం చుట్టేలా జిహెచ్ఎంసి కి ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరారు.

## మహిళా శక్తికి నిదర్శనం బుజ్జిలాపురం మాధవి



**మోత్కూరు, మార్చి 7 (నిఘా న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గౌరవించడానికి ప్రతి ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న నిర్వహించుకుంటాము. అందులో భాగంగా మోత్కూరు మండలం బుజ్జిలాపురం గ్రామానికి చెందిన లింగాల మాధవి నిరుపేద,వ్యవసాయ కుటుంబ నేపథ్యం కలిగిన ఈమె భర్త లింగాల సత్తిరెడ్డి 2015 ఆగస్టులో వ్యవసాయ పెట్టుబడులకు చేసిన అప్పుల ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా దెబ్బతిని ఆత్మహత్య చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు కుమారుడు,కూతురు ఉన్నారు. కుమారుడు లింగాల ఉపేందర్ రెడ్డి ఇంటర్మీడియట్ ఫైనల్ ఇయర్ చదువుతుండగా, కూతురు మానసిక వికలాంగురాలు. పిల్లల చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో పిల్లలకు అన్ని తానై తమకున్న వ్యవసాయ భూమిలో సేద్యం చేసుకుంటూ పిల్లలకు విద్య బుద్ధులు నేర్పిస్తూ, కష్టసుఖాలతో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తుంది. తనకున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ అందులో వచ్చే డబ్బులు పిల్లల చదువులకు, కుటుంబ ఖర్చులకు సరిపోకపోవడంతో తాను వ్యవసాయ కూలీగా వెళ్లి పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తూ, బాగోవులు చూస్తూ జీవనం సాగిస్తుంది. కానీ ఆ తల్లి ఆవేదన మొత్తం తన భర్త చనిపోతే ఓ మహిళా శక్తి ఎలా ఉంటుందో అని నేటి సమాజానికి స్ఫూర్తినిస్తుంది.

## హుస్నాబాద్‌లో కలెక్టర్ మను చౌదరి పర్యటన



**హుస్నాబాద్, మార్చ్ 7 (నిఘా న్యూస్):** అక్కన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయడానికి పైలెట్ ప్రాజెక్టు గా ఎంచుకున్న ప్రసిద్ధ ఫార్మర్, ప్రొడ్యూసర్, ఆర్గనైజేషన్ సిఈఓ, డైరెక్టర్లు, అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎఫ్ బి ఓ లను వ్యాపార లావాదేవీలు, బలోపేతం చేయడానికి సూచనలు, మార్కెట్ సౌకర్యాలను అందించడం కోసం క్రిషి కల్ప ఫౌండేషన్ వాళ్ళ పనితీరును అడుగుతూ వారు నిర్ణీత వ్యవధి లోపు మార్కెట్ సౌకర్యాలను పూర్తి స్థాయిలో నేర్చుకుని స్వతహాగా చేయగలగాలి. స్థానికంగా ఏం పంటలు పండిస్తున్నారనే విషయాలను తెలుసుకుని రాష్ట్రంలో వివిధ మార్కెట్‌లో ధరలను గూర్చి, అక్కడ ఉన్న వాతావరణ పరిస్థితులకు గుర్తించి మనం ఎలాంటివి పంటలను ఎగుమతి చేయడం లాంటి విషయ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలి. ప్రసిద్ధ ఎఫ్ బీ ఓ అందరికీ ఒక రోల్ మోడల్ గా నిలవాలి. స్టార్ట్ అప్ కంపెనీలు అందుబాటులోకి ఉన్న వాటిని స్థానిక అవసరాల మేరకు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్క డైరెక్టర్ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలి. అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు ఏది పెడితే బాగుంటదో అన్వేషణ చేయాలని సూచించారు. ఆక్కన పేట మండలంలోని అంతకపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో నిర్మాణ్ సంస్థ సౌజన్యంతో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న కంప్యూటర్ ల్యాబ్ పనులను పరిశీలించారు. హుస్నాబాద్ ఐఓసీలో హుస్నాబాద్, కోహెడ మండలాల్లో రంగనాయక సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ల కాలువల భూసేకరణ నేషనల్ హైవే పనులు ఆగిన చోట భూసేకరణ, హుస్నాబాద్ లో నిర్మించబోతున్న పలు ప్రభుత్వ భవనాల భూసేకరణ గురించి ఆర్డీవో రామ్మూర్తి తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలని తెలిపారు.



## మదీన గూడలో కల్కి జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి, మార్చి 7 (నిఘా న్యూస్):** మియాపూర్ మదినగూడ లోని అమ్మ భగవాన్ ఆలయంలో కల్కి భగవాన్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు కొరిపల్లి రాఘవరావు, సంధ్యాదేవి దంపతులు తొలి పూజ నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భజనలు ప్రత్యేక పూజలతో పాటు పాదుకాభిషేకం, అన్నదానం, ప్రసాదాల వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శివ కార్యక్రమాల్లో అనాధ ఆశ్రమానికి బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను అందజేశారు. అరవింద్ దాసాజీ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అన్నపూర్ణ తులసి రాజా రవీందర్ తారక్ రఘు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## జిల్లా ఎస్పీని కలిసిన మక్తల్ సిఐ



**నారాయణపేట, మార్చ్ 7 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సిఐ రామ్ లాల్ పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుక్రవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ని ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఎస్పీ నూతన సిఐ కి శుభాకాంక్షలు తెలిపి, సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## సూరంపాలెం ప్రాజెక్ట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల





**గోకవరం, మార్చి 7 (నిఘా న్యూస్):** నీటి ఎద్దడితో వెలవెలబోయిన సూరంపాలెం ప్రాజెక్టును పరిశీలించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ. గోకవరం మండలంలో సూరంపాలెం ఆయకట్టు పరిధిలోని పంట పొలాలు నీటి ఎద్దడితో కటకట లాడుతున్నాయి. ఆరుగాలం పండించిన పంట చేతికొచ్చే సమయానికి నీరు అందకపోవడంతో రైతాంగమంతా ఆవేదనకు గురవడం జరిగింది. స్థానిక రైతాంగ కష్టనష్టాలపై ఎమ్మెల్యే నెహ్రూ పరిశీలించారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నటువంటి ప్రాజెక్టులను ఆయన పరిశీలించడం జరిగింది. గంగవరం , రంపచోడవరం ఏజెన్సీ మండలాల్లో ఆయన పర్యటించారు. సూరంపాలెం రిజర్వాయర్ కు నీటిని రప్పించే సాద్యాసాద్యాలపై ప్రాజెక్ట్ కు సంబంధించిన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ భూపతిపాలెం ప్రాజెక్టు నుండి సూరంపాలెం ప్రాజెక్టుకు 18 కిలోమీటర్లు మాత్రమే దూరమని సుమారు నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించితే సూరంపాలెం రైతాంగానికి ఇబ్బందులు ఉండమన్నారు. ఇదే విషయంపై ఇరిగేషన్ ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ కు వినతిపత్రం అందించడం జరుగుతుందన్నారు. భూపతిపాలెం ఫేజ్-2 పూర్తి చేసుకోగలిగితే సూరంపాలెం రైతాంగానికి నీరు పుష్కలంగా అందుతుందన్నారు. అయితే ఇప్పుడు దాల్వా పంటను, మొక్కజొన్న పంటలను రక్షించుకోవడానికి తక్షణమే కాలువ పూడికతీత పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, టిడిపి అధికార ప్రతినిధి ఎస్ఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య బోర్డు మెంబర్ కొత్తా కొండబాబు, రాష్ట్రస్థాయి టిడిపి నాయకులు, జిల్లాస్థాయి, నియోజవర్గ, మండల స్థాయి టిడిపి, జనసేన,బిజెపి నాయకులు , స్థానిక రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెయిన్ బో స్కూల్లో..
# విద్యార్థికి కరెంట్ షాక్..!



### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
### విషమంగా ఉన్న చిన్నారి పరిస్థితి

**శేరిలింగంపల్లి, మార్చి 7 (నిఘా న్యూస్):** కరెంట్ షాక్ తో విద్యార్థి తీవ్రంగా గాయపడిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. చందానగర్ లోని రెయిన్ బో స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న గౌరీ, స్నేహితురాలితో కలిసి ఆడుతుండగా షటిల్ కాక్ విద్యుత్ గలపై పడింది. ఇనుపరాడు సహాయంతో కాక్ తీసేందుకు ప్రయత్ని స్తుండగా విద్యుత్ షాకు గురైంది. షాక్‌కు గురైన గౌరీని స్థానికులు గమనించి దవఖానకు తరలించారు. కాగా గౌరీ తల్లిదండ్రులు తమ పాప స్కూల్లో ఉందని, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పాపను స్కూల్ నుంచి బయటకు ఎలా పంపిస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం విద్యుత్ షాక్ కు గురైన గౌరీ గురించి స్కూల్ యాజమాన్యం పట్టించుకోలేదని, పోలీసులు పిలిచినా రావడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, చేతులతో పాటు కడుపుకు తీవ్ర గాయాలయ్యాయని వారం రోజులుగా ఐసీయూలో చికిత్స పొందుతుందన్నారు. రెయిన్బో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తమ పాపకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులగా ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్ అందుబాటులోకి రాకుండా తప్పించుకు తిరుగుతున్నారంటూ వాపోయారు.





## లోక్ అదాలత్ పై ట్రాఫిక్ పోలీసుల అవగాహన

**సిద్దిపేట, మార్చి 7(నిఘా న్యూస్):** జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులలో రాజీ పడాలని రాజీమార్గం రాజ మార్గమని, ఎలాంటి డబ్బులు, శ్రమ, సమయం కోర్టు చుట్టూ తిరుగుతూ వృధా కాకుండా లోక్ అదాలత్ కేసులు పరిష్కరించుకోవాలని ప్రజలకు వాహన దారులకు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా సిద్దిపేట పట్టణంలో సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది, అధికారులు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులలో ఇలాంటి ఇబ్బంది లేకుండా రాజీ పడవచ్చని సమయము డబ్బులు ఆదా అవుతాయని ప్రజలకు సూచించారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ




**హైదరాబాద్, మార్చి 7 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

## మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 25వ వర్ధంతి



**కీసర, మార్చ్ 7 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధి మాధవ రెడ్డి బ్రిడ్జి సమీపంలోని దివంగత ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్తూపం వద్ద మాధవరెడ్డి కుటుంబ సభ్యులు ఉమా మాధవరెడ్డి తనయుడు యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి ఆయన స్తూపం వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి స్తూపం దగ్గర నివాళులర్పించారు. అతను చనిపోయి 25 సంవత్సరాల క్రితం నక్సలైట్ తూటాలకు బలైన మాజీ మంత్రి మాధవరెడ్డి అని బీబీనగర్ మండలపాక్స్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తన సేవలు రాష్ట్ర ప్రజలు గుర్తు పెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండలపాక్స్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బీబీనగర్ మండలం మాజీ ఎంపీపీ కాటేపల్లి గోపాల్ రెడ్డి, బొక్క మోహన్ రెడ్డి, వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మెట్టు మోహన్ రెడ్డి మహేష్ గౌడ్ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల రామ్ చందర్ మృతి

- మాట ఇచ్చి మరచిన సీఎం లిఐలమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి
- బీఎస్పీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ డిమాండ్

**వరంగల్, మార్చి 7( నిఘా న్యూస్):** నిజాం పాలనలో తెలంగాణ విముక్తి కోసం దున్నేవాడిదే భూమి అంటూ భూ పోరాటంలో నిజాంను గడగడలాడించిన యోధురాలు తెలంగాణ మొట్టమొదటి ఉద్యమ కారురాలు చిట్యాల చాకలి ఐలమ్మ నేడు ఐలమ్మ కుటుంబం దీనస్థితిలో ఉంది ఐలమ్మ మనవడు అనారోగ్యంతో మంచాన పడ్డాడు. ముని మన వాడికి కొన్నాళ్ల క్రితం రోడ్ యాక్సిడెంట్లో కాళ్లకు దెబ్బలు తాగడం వల్ల ఇంటికి పరిమిత మయ్యాడు కుటుంబాన్ని ఆదుకునే నాదులే లేరా స్వరాష్ట్ర తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాక కూడా ఉద్యమకారుల కుటుంబాలను పట్టించుకునే నాథుడే లేడా సెప్టెంబర్ 10 చాకలి ఐలమ్మ వర్ధంతి నాడు హైదరాబాద్ రవీంద్రభారతిలో చాకలి ఐలమ్మ మనవరాలికి రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ఉత్తర్వులు ఇస్తానని చెప్పిన మాట సీఎం రేవంత్ రెడ్డి హామీ మాటలకే పరిమిత మైనాయి గత ప్రభుత్వం చేసిన తప్పులే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది. ఇప్పటికైనా కనులు తెరిచి తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి వాళ్లకు సరైన న్యాయం చేయండి. ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అంటే ముఖ్య కారణం నాడు స్వాతంత్రానికి ముందు పోరాడిన ఉద్యమకారులు నేడు తెలంగాణ కోసం ఊపిరి తీసుకున్న వందలాది ఉద్యమకారుల ఫలితమే ఈ తెలంగాణ రాష్ట్రం మీరు కూర్చునే కుర్చీల మీద పదవులు తెలంగాణ అమరవీరుల ప్రాణాలు వదిలిన గుండెలపై అని మర్చిపోకండి. ఇకనైనా సిగ్గు తెచ్చుకొని అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి వాళ్ళని



ఆదుకోవాలని బి ఎస్ పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.

## శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారికి కుంభోత్సవం



**శ్రీశైలం, మార్చి 7 (నిఘా న్యూస్):** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం (ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సాంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 13 న ఈ కుంభోత్సవం నిర్వహించ బడుతుంది. అమ్మవారికి సాత్త్విక బలి నిర్వహించేందుకు (కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం, శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

### కాలం చెల్లిన కూల్ డ్రింక్స్‌పై..
## టాస్క్‌ఫోర్స్ పోలీసుల కొరడా



**వరంగల్, మార్చి 7 (నిఘా న్యూస్):** వరంగల్ కరీమబాదులోని లోని సాయిబాబా కూల్ డ్రింక్స్ డిస్ట్రిబ్యూటర్‌లో కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ లభ్యం కాలం చెల్లిన దాదాపు 21 రకాల సుమారు 77,935 వేల విలువ గల కూల్ డ్రింకులు స్వాధీనం వరంగల్ మహా నగరంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో నాణ్యత పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే గట్టి నిర్ణయంతో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎసిపి మధుసూదన్ ఆద్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం రంజిత్ కుమార్ తన సిబ్బందితో కొత్తిమీర కారు శైలజ భర్త రాజు నడుపుతున్న సాయిబాబా కూల్ డ్రింక్స్ డిస్ట్రిబ్యూషన్ షాపు లో వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం రంజిత్ కుమార్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు సంయుక్తంగా దాడి చేసి అమ్మకానికి సిద్ధంగా ఉన్న కాలం చెల్లిన కూల్ డ్రింక్స్, 21 రకాల ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని షాప్ ఓనర్ కొత్తిమీర కార్ శైలజ భర్త రాజు (35) ఆరే కటిక కరీమాబాద్ వరంగల్ మిల్స్ కాలనీ ఎస్ హెచ్ ఓ కి అప్పగించారు పోలీస్ వారి హెచ్చరిక ఆహార భద్రత విషయంలో అపరిశుభ్రంగా కాలం చెల్లిన ఆహార భద్రత గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006, 2011 రూల్స్ రెగ్యులేషన్స్ ప్రకారం నిబంధనలు పాటించని ఫుడ్ సేఫ్టీ శాఖ సహాయంతో వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం ఇట్టి దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్ ఎస్ఐ వద్దే దిలీప్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారిని చిదిమేసిన కుక్కలు

### బాలిక పరిస్థితి విషమం
### గోల్నాక కమలానగర్ లో ఘటనా



**అంబర్‌పేట, మార్చ్ 7(నిఘా న్యూస్):** ఇంటిముందు ఆడుకుంటున్న చిన్నారిపై ఊర కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారి పరిస్థితి విషమంగా ఉంది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గోల్నాక కమలానగర్ బస్తీకి చెందిన మమత కుమార్తె శ్రీలక్ష్మి(19 నెలలు) శుక్రవారం రాత్రి ఇంటి ముందు ఆడుకుంటుంది. అదే సమయంలో పక్కనే ఉన్న మూసీ నది నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ఊర కుక్కలు బాలికపై ఒక్కసారిగా దాడి చేసి పక్కనే పొదల్లోకి లాక్కుపోయాయి. ఈ దాడిలో బాలిక తల, మెడ, కడుపు, వీపు,చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు శ్రీలక్ష్మి హుటాహుటిన చికిత్స నిమిత్తం నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం బాలిక పరిస్థితి విషమంగా ఉంది. ఈ మేరకు సమాచారం అందుకున్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఊర కుక్కల బెడదను నివారించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు.

### మూసీలో మూడు ఎకరాల
# ప్రభుత్వ స్థలం కబ్జా

- ప్రభుత్వ స్థలంలో ప్రజల ఉపయోగార్థం నిర్మాణాలు చేపట్టాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌కు ఛ లేఖ రాసిన కార్పొరేటర్ లావణ్య



**అంబర్‌పేట, మార్చ్ 7(నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ కమల నగర్ బస్తీలో మూసీ నదిని ఆనుకొని మూడు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కాపాడి, అక్కడ స్థానిక ప్రజల సౌకర్యార్థం ఆధునాతన పార్క్ అభివృద్ధి చేయాలని, మినీ ఫంక్షన్ హాల్ నిర్మించాలని డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శు క్రవారం కార్పొరేటర్ ముఖ్యమంత్రికి లేఖ రాశా రు. ఈ స్థలాన్ని కొంతమంది కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని కార్పొ రేటర్ లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా నిరక్షరా స్యులైన పేద ప్రజలకు ఈ స్థలాన్ని అమ్మి మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని తెలి పారు. ఈ ప్రభుత్వ స్థలాన్ని జిహెచ్ఎంసి స్వాధీనం చేసుకునే దిశగా ముఖ్యమంత్రి ఆదే శాలు జారీ చేయాలని కోరారు. కబ్జాదారుల బారి నుంచి ప్రభుత్వ స్థలాన్ని రక్షించేందుకు చుట్టు ప్రహరీ కూడా నిర్మించాలన్నారు. ఈ రెండు ఎకరాల స్థలంలో పార్కును అభివృద్ధి చేసి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని,మిగతా ఎకరం స్థలంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మించాలని సీఎంను కార్పొరేటర్ కోరా రు. ఈ మినీ ఫంక్షన్ హాల్ తులసి రామ్ నగర్ (లంక), కమలానగర్, లక్ష్మీ నగర్, శంకర్ నగర్, మారుతి నగర్, గంగానగర్ తదితర బస్తీ వాసులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలి పారు. ఇక్కడి బస్తీలలో నివసించే పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని మినీ ఫంక్షన్ హాల్ నిర్మిస్తే పేద కుటుంబాల పెళ్లిళ్లకు, చిన్న చిన్న ఫంక్షన్ చేసుకోవడానికి అణువుగా ఉంటుందని తెలి పారు. పార్క్ అభివృద్ధికి మినీ ఫంక్షన్ హాల్ నిర్మా ణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగినన్ని నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు.

## మిస్సెస్ యూనివర్స్ సృజనకు ఘన సన్మానం



**కీసర, మార్చి 7 (నిఘా న్యూస్):** మహిళ దినోత్సవ సందర్భంగా కోటపాటి ఫౌండేషన్ పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మిస్సెస్ యూనివర్స్ 2022 సృజనకు ఘన సన్మానం. ఈ సందర్భంగా చైర్మన్ కోటపాటి మురళి మాట్లాడుతూ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కోటపాటి ఫౌండేషన్ పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మిస్సెస్ యూనివర్సి 2022 సృజనకు ఘన సన్మానం చేయడం జరిగిందని అన్నారు. దేశంలో మహిళలు రోజురోజుకు అభివృద్ధి లోకి వస్తున్నారని మరింత అభివృద్ధిలోకి మహిళలు రావాలని ఆయన అన్నారు. దేశంలో ఇప్పటికే రిజర్వేషన్లలో మహిళలు ముందుంటున్నారని, ప్రతి పనిలో మహిళలు అభివృద్ధి చెందుతున్న మన దేశంలో మంచి అభివృద్ధిలోకి రాణిస్తున్నారని ఆయన అన్నారు. మహిళా లోకం అన్ని రంగాలలో పురుషులతో పాటు పోటీ పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మిస్సెస్ యూనివర్సిటీ 2022 సృజన మాట్లాడుతూ మహిళలు వంటగదికి పరిమితం కాకుండా రాష్ట్రం, దేశం, ప్రపంచంలో మహిళలు ఎందులోనూ పురుషుల కంటే తక్కువ కాదని, అన్ని రంగాల్లోనూ పురుషులతో పోటీ పడుతున్నామని ఆమె తెలిపారు. మహిళలు రోజురోజుకు అభివృద్ధిలోకి వస్తున్నారని, ఇంటి నుంచి బయటకు వెళ్తే కానీ ప్రపంచం ఏ దిక్కున పోతుంది ఏ విధమైన అభివృద్ధి చెందుతుంది అన్న అభిప్రాయాలతో మహిళలు రోజురోజుకీ తెలుసుకుంటున్నారని, ఇల్లు చక్కదిద్దడమే కాదని, రాష్ట్ర, దేశ, ప్రపంచ రాజకీయాల్లోనూ మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మురళీమోహన్ రాజు, మంతెన శాంతి కుమారి హైకోర్టు లాయర్ సంఘసేవకర్త, అల్లూరి విజయలక్ష్మి ప్రముఖ వైద్యులు, చేత దివ్య, అరుణ్ జ్యోతి, ఈదెల సరోజ, బుక్కపట్నం రమాదేవి, సుజాత కోకిల, ఉప్పు అంబికా, మమత తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com